11 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి, నల్లగొండ

సంపుటి :07 సంచిక : 191 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




మంగళవారం రోజున రాత్రి జైనథ్ మండలం కౌటా గ్రామంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్ మండలం వెలుతురు డిసెంబర్ 10:

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం





**హైదరాబాద్,డిసెంబర్10 వెలుతురు:** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు.



## మంత్రి శ్రీమతి కొండా సురేఖ మరొక రికార్డు సృష్టించారు.

- తన వద్దకు వచ్చిన ప్రతి పేద, నిరుపేదలకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా చేయూత అందజేసిన మంత్రి సురేఖ.
- 2024 లో 663 చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు... రూ. 3, 03,28,000 అందజేశారు
- 2025 లో 4,668 చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు... రూ. 17,37,57,890 అందజేశారు
- గత రెండేండ్లలో రూ. 20 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు తన నియోజకవర్గ ప్రజానీకంకి అందించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.
- హర్షం వ్యక్తం చేస్తున్న వరంగల్ జిల్లా ప్రజలు.

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:

# నేడే తొలివిడత పంచాయితీ పోరు



- ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం
- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**హైదరాబాద్,డిసెంబర్10 వెలుతురు:** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడు తూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న

# 'మీ డబ్బు.. మీ హక్కు'



- అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి
- ప్రధాని మోడీ మరోమారు పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబర్10 వెలుతురు :** అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేం దుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14

# గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

- పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు
- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,డిసెంబర్10 వెలుతురు:** గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ



# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

- గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం,
- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు,
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్10 వెలుతురు:** హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ



# పల్లెలే దేశానికి వెన్నెముక

అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం

ఏపీలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నా

ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు

ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం

పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్

**అమరావతి,డిసెంబర్10 వెలుతురు:** పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ

# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

- అప్పుల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్
- వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు
- గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు
- ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు




**అమరావతి,డిసెంబర్10 వెలుతురు:** ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు

# అమెరికాలో బిజీగా లోకేశ్ పర్యటన

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్

అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌లతో భేటీ



## 'మీ డబ్బు.. మీ హక్కు'

వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత - బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

## అమెరికాలో బిజీగా లోకేశ్ పర్యటన

**శాన్ ఫ్రాన్సిస్కో,డిసెంబర్10 వెలుతురు:**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అమెరికాలో పర్యటిస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ టెక్ దిగ్గజ సంస్థల సీఈవోలతో సమావేశమయ్యారు. శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌లతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో జరిగిన సమావేశంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న 15 బిలియన్ డాలర్ల ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై ప్రధానంగా చర్చించారు. ఈ భారీ పెట్టుబడికి ముందుకు వచ్చినందుకు గూగుల్ బృందానికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో రాబోతున్న డ్రోన్ సిటీలో గూగుల్ డ్రోన్ అసెంబ్లీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సుందర్ పిచాయ్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అమెరికా వెలుపల గూగుల్ పెడుతున్న అతిపెద్ద ఎఫ్‌డీఐ విశాఖ డేటా సెంటర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ కూడా పాల్గొన్నారు. అనంతరం అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, శంతను నారాయణన్ డైరెక్టర్‌గా ఉన్న ÷జైర్, కేకేఆర్ వంటి సంస్థల పెట్టుబడులను కూడా ఏపీకి తీసుకురావాలని కోరారు. విశాఖలోని ఫార్మా జోన్‌లో ÷జైర్ ఎ÷-లాంట్ ఏర్పాటు, ఆరోగ్య సంరక్షణ రంగంలో కేకేఆర్ పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని విన్నవించారు. మంత్రి లోకేష్ చేసిన విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన శంతను నారాయణన్, తన సహచరులతో చర్చించి తగిన నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## నేడే తొలివిడత పంచాయితీ పోరు

తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్లు కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

## పల్లెలే దేశానికి వెన్నెముక

తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతులు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతలు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు.

ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్శదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## బేడా బుడగ జంగం కాంగ్రెస్ కి మద్దతులుగా నిలవండి

**- కడమంచి ముత్తయ్య**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బేడ బుడగ జంగాలు జాతికి చెందిన ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు SC సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య.కాంగ్రెస్ పార్టీ బేడ బుడగ జంగాలకు ఎన్నో విధాలుగా ఆదుకుందని, కొన్ని చట్టాలు తీసుకువచ్చింది అని దాని ఫలితంగా చాలా మందికి న్యాయం జరిగిందని. ఏ ఇతర పార్టీలో బుడగజంగాలు జాతిని పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ తోనే మన జాతికి మంచి జరుగుతుంది అని అన్నారు కడమంచి ముత్తయ్య. ఏ ఇతర పార్టీలో మన జాతిని పట్టించుకోని సమయంలో కాంగ్రెస్ పార్టీ మన జాతికి అండదండగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 2008 లో తీసుకు వొచ్చిన GO నెంబర్ 84 ద్వారా మన జాతిలో ఎవరినైనా కుల ధ్రువీకరణ పత్రం కోసం ఆర్డీవో దగ్గర కాకుండ ఎమ్మార్వో తోనే అయ్యేవిధంగా చట్టం తీసుకొచ్చారు దీని ద్వారా జాబులు కోసం, చదువు కోసమైనా కుల ధ్రువీకరణ పత్రం ఎమ్మార్వో దగ్గరని డైరెక్ట్ గా తీసుకుని వేసులుబాటును కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణలో SC లో తొమ్మిదో నెంబర్ నుంచి A గ్రూపులో చేర్చడం వల్ల మనకి ఇంకా మరింత ప్రయోజనం చేకూరింది అని అన్నారు.

## ఏ ఏ అభ్యర్థికి ఎంతమంది ఏజెంట్లు?

**హైదరాబాద్ వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో అభ్యర్థుల తరపున ఏజెంట్లు కీలకంగా వ్యవహరిస్తారు. సదరు వార్డు, గ్రామ పంచాయతీ ఓటరు ఓటేసేందుకు వచ్చినప్పుడు ఆ వ్యక్తి పేరును పోలింగ్ అధికారులు చదువుతారు. అభ్యర్థుల తరఫున ఏజెంట్లు ఎవరూ అభ్యంతరం తెలపకపోతేనే ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు అనుమతిస్తారు. అభ్యంతరాలు వ్యక్తమైతే ఓటరు ఐడీ, ఇతర ఆధారాలను పరిశీలించి తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటారు. సర్పంచి అభ్యర్థికి ప్రతి వార్డుకు ఇద్దరి చొప్పున ఏజెంట్లను అనుమతిస్తారు. సదరు గ్రామ పంచాయతీ ఓటర్లుగా నమోదై ఉండాలి. లోపలికి ఒక ఏజెంటు ను మాత్రమే అధికారులు అనుమతిస్తారు. మరొక ఏజెంట్ రిలీవర్గా బయట ఉండాలి. వార్డు స్థానానికి బరిలో నిలిచిన అభ్యర్థి తరపున ఇద్దరు ఏజెంట్లు ఉండగా.. వీరిలో ఒకరు పోలింగ్ కేంద్రం లోపల, మరొకరు రిలీవర్గా వ్యవహరిస్తారు. ఆయా ఏజెంట్లు సదరు వార్డు పరిధిలో ఓటర్లుగా నమోదై ఉండాలి. ఉద్యోగస్థులు, గౌరవ వేతనం పొందే ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ సభ్యులు, సహకార సంఘాల ఛైర్మన్లు, ప్రభుత్వ ప్లీడర్, ప్రభుత్వ సంస్థల ఛైర్మన్లు ఏజెంట్లుగా వ్యవహరించ కూడదు.

## బీసీ రిజర్వేషన్స్ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

**మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం**



**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 10:** జంతర్ మంతర్ న్యూఢిల్లీ వద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ల సాధన కోసం జంతర్ మంతర్లో మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో తీర్మానాలు: బీసీలకు చట్ట సభల్లో 50% రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీల 42% రిజర్వేషన్ల రెండు బిల్లులను పార్లమెంట్ లో ఆమోదించి 9 వ షెడ్యూల్డ్ చేర్చాలి, మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు 50%రిజర్వేషన్లు కేటాయించాలి, కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలి, బీసీ విద్యార్థులకు 10k rank CAP విధానాన్ని తొలగించి బీసీ విద్యార్థు పూర్తి ఫీజును ప్రభుత్వమే చెల్లించాలి, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన ను వెంటనే ప్రారంభించాలి, ముఖ్యంగా తెలంగాణ జరిగే ఎన్నికలు బీసీలకు నష్ట చేసే విధంగా ఉన్నాయి కాబట్టి మొన్న హైకోర్టు కొట్టివేసిన సుప్రీంకోర్టు ను ఆశ్రయిస్తం మని మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు, ఆళ్ల రామకృష్ణ జాతీయ బీసీ మేధావుల సంఘం అధ్యక్షులు, మాట్లాడుతూ మన దేశంలో బీసీలంటే పాలకులకు పార్టీ లకు అసలులేక్క లేదు అని అసహనం వ్యక్తం చేశారు, Dr, ర్యాగా అరుణ్ కుమార్ మాట్లాడుతు దేశం లోఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలు బాగుపడకుండా దేశం బాగుపడదు అని అన్నారు, ఈ కార్యక్రమంలో బొల్లం లింగ మూర్తి పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎర్ర శ్రీహరి ఉపాధ్యక్షులు,గిరగాని భిక్షపతి గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, తవతం సత్యనారాయణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పెంట అజయ్ పటేల్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,అది మల్లేశం పటేల్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, స్వరూప జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు

## తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

**- రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్10( వెలుతురు):** తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయన్నారు. ప్రజలంతా తనిఖీలకు సహకరించి.. ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు

**- యువతకు సూచించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంచుకోగలిగితేనే యువత తాము కోరుకున్న ఉద్యోగాలను పొందగలుగుతారని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. కాలానుగుణంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన వారే తమ వృత్తులో నిలదొక్కుకోగలుతారని అన్నారు. బుధవారం నాడు టీ-వర్క్స్ ప్రాంగణంలో 'పాత్ వే టు తైవాన్' పేరుతో జరిగిన తైవాన్ లో ఉద్యోగాల కల్పనకు జరిగిన మొదటి రౌండ్ ఇంటర్వ్యూల కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ- వర్క్స్ సిఇఓ జోగిందర్ తనికెళ్ల, తైవాన్







ఐటీ, పరిశ్రమల మంత్రి సమక్షంలో ఎంఓయు ప్రతులను మార్చుకున్న టి వర్క్స్ సిఇఓ జోగిందర్ తనికెళ్ల, టేలెంట్ తైవాన్ ప్రతినిధి ఈడెన్ లియెన్

ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ ప్రతినిధి ఈడెన్ లియెన్ (Eden Lien) లు మంత్రి సమక్షంలో ఉద్యోగాల కల్పన, ఉన్నత విద్యా కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఒప్పందం( ఎంఓయు) పై సంతకాలు చేసారు. తైవాన్ కు చెందిన రియల్ టెక్, లాజిటెక్, మీడియాటెక్, విస్ట్రాన్, హిమాక్స్, కౌపాంగ్, ఐటిఆర్ ఐ (Realtech, Logitech, Mediatek, Wistron, Himax, Coupang, ITRI) దీని కోసం ముందుకొచ్చాయి. ఈ ప్రోగ్రాం ద్వారా ఇక్కడి విద్యార్థులను తైవాన్ కంపెనీలు మొదటి రౌండ్ ప్రాథమిక ఎంపిక ప్రక్రియ పూర్తి చేసుకుని తదుపరి దశలో తైవాన్ ను ఆహ్వానిస్తాయి. మొదటి విడతగా 20 ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు తొలిదశ ఇంటర్వ్యూల కోసం హాజరయ్యారు. తైవాన్ కంపెనీలు ప్రతిభావంతుల వేటలో దేశం మొత్తం మీద తెలంగాణాను ఎంపిక చేసుకున్నందుకు శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తొలిదశ ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరు నెలల పాటు ఇక్కడ (చైనీస్) మాండరిన్ భాషను నేర్చుకోవాల్సి ఉంటుంది. ఆతర్వాత మాండరిన్ భాష, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు తైవాన్ లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. దీని కోసం 8 తైవాన్ కంపెనీలు ఇక్కడికి వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి (HDFC) బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్ చల్లవర్ తమ పరివర్తన్ ( CSR) ఫండ్ కింద టీ-వర్క్స్ ఫౌండేషన్ కు రూ.1.5 కోట్ల నిధులను సమకూర్చనున్నట్టు శ్రీధర్ బాబు సమక్షంలో ప్రకటించారు. దీనిని పర్యావరణ అనుకూల విధానాల్లో వస్తూత్పత్తి, ఆవిష్కరణలు చేసే అంకుర సంస్థలకు సహాయనిధిగా అందజేస్తారు. కేవలం 2.2 కోట్ల జనాభా ఉన్న తైవాన్ చిప్ ల తయారీ, టెక్నాలజీ రంగాల్లో ప్రపంచమంతా ఆధారపడే స్థాయికి ఎదిగింది. భవిష్యత్తు టెక్నాలజీల గురించి తైవాన్ ముందు చూపు, శ్రమించే తత్వాన్ని తెలంగాణా యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. ప్రపంచ అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అనువర్తనం చెందడం వల్లే తైవాన్ కు ఇదంతా సాధ్యమైందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో తైవానీస్ యూనివర్సిటీలు తమ విద్యాసంస్థల ప్రాముఖ్యతను వివరించే స్టాళ్లను ఏర్పాటు చేసాయి. 12 వ తరగతి, డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులు తమ యూనివర్సిటీల్లో చేరితే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని యూనివర్సిటీల ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో టీ హబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కల్నల్ టి.ఎం. ప్రవీణ్ కుమార్, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ సిఇఓ జోనాథన్ లియావో, ప్రతినిధులు టెర్రా లిన్, ఇడెన్ లియెన్, హైదరాబాద్ ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. శివరామకృష్ణ వంజరి తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మీ పథకం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు సిబ్బందికి అభినందనలు, శుభాకాంక్షలు

- **విజన్ 2047 లో భాగంగా ప్రజా రవాణా ను 28 శాతం నుండి 70 శాతానికి పెంచాలి..**
- **ప్రజా రవాణా మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఆర్టీసీ ఉద్యోగులు మరింత కష్టపడాలి..**
- **ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తాం...**
- **ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు అధునాతన సౌకర్యాలతో ఆర్టీసీ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తా**
- **సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం మా ప్రధాన లక్ష్యం**
- **ఆర్టీసీ ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్**






**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బస్ భవన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఉన్న ఆర్టీసీ అధికారులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహా లక్ష్మీ పథకం విజయవంతానికి నిరంతరం శ్రమిస్తున్న డ్రైవర్లు , కండక్టర్లు , శ్రామిక్ ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రవాణా శాఖ మంత్రి గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎండీ , ఈడి లు సత్కరించారు. ఆర్టీసీని మరింత విస్తృత పర్చాలని క్షేత్ర స్థాయిలో రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ కొత్త రూట్లను అన్వేషించి ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపించేలా కార్యాచరణ తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఇప్పటికే హైదరాబాద్ నగరంలో గత మూడు నెలలుగా సర్వే చేసి 373 కొత్త రూట్లలో ఈరోజు నుండి ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా రింగ్ రోడ్డు వెలుపల ఉన్న దాదాపు 7 లక్షల మందికి కొత్తగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేశారు. కొత్త రూట్లు లో బస్సులు నడిపినప్పుడే విజన్ 2047 లో మన లక్ష్యాలకు అనుగుణంగా ఇప్పుడున్న 28 శాతం ప్రజా రవాణా ను 70 శాతానికి పెంచుకోవడానికి సాధ్యం అవుతుందని సూచించారు. అందుకోసం ఇపుడున్న ఆర్టీసీ మూడింతల వ్యవస్థ అవసరమని అందుకు ఉద్యోగులు సిబ్బంది కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.దతమకు సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ప్రథమ కర్తవ్యమని ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ సిబ్బంది స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. అటు అధికారులు సైతం ఆర్టీసీ సిబ్బంది విషయంలో కఠినంగా కాకుండా కుటుంబ సభ్యుల మాదిరి వ్యవహరించాలని అప్పుడే వారు సంస్థ కోసం మరింత పనిచేస్తారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల మీద దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇటీవల సిరిసిల్ల లో జరిగిన ఘటనలో డ్రైవర్ కి సంస్థ అండగా ఉందన్నారు.మీ ప్రతినిధి గా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తో చర్చిస్తున్నానని ఆర్థిక పరమైన అంశాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీని నిర్వీర్యం చేసి సంస్థ ఉనికికే ప్రశ్నార్థకంగా మారిందని ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహా లక్ష్మీ పథకం ద్వారా 90 కి పైగా డిపోలు లాభాల బాటలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన డిపోలు కూడా లాభాల్లోకి వచ్చేలా పని చేయాలని ఆదేశించారు. గతంలో 2011 లో నియామకాలు జరిగితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 3038 పోస్టులకు డ్రైవర్ , శ్రామిక్, సూపర్ వైజర్ పోస్టులకు నియామకాలు జరుగుతున్నాయని ,2014 తరువాత మళ్ళీ తమ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో 2476 నూతన బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు. అంటే ఇప్పుడున్న బస్సుల్లో 40 శాతం ఈ రెండు సంవత్సరాల కాలంలో వచ్చినవే అని , సంస్థ లో కారుణ్య నియామకాలు కింద బ్రెడ్ విన్నర్ స్కిం కింద 800 మెడికల్ అన్ ఫిట్ కింద 390 మంది మొత్తం 1190 మందిని నియమించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నూతనంగా పెద్దపల్లి ,ములుగు జిల్లా ఏటూరు నాగారం లకు కొత్త డిపోలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో బస్ స్టేషన్ ల అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో నగరంలో 2800 ఈవీ బస్సులు నడుస్తున్నాయని పూర్తి స్థాయిలో కాలుష్యాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ బస్సులు వస్తున్నాయని ఈరోజు 65 బస్సులు వచ్చాయన్నారు. ఇప్పటికే 810 ఈవీ బస్సులు హైదరాబాద్ ,నల్గొండ ,కరీంనగర్ , నిజామాబాద్ ,వరంగల్ లో నడుస్తున్నాయని వచ్చే జనవరి లో మరో 175 బస్సులు వస్తున్నట్లు వెల్లడించారు. సెర్ప్ మహిళా శక్తి కింద మండల మహిళ సంఘాలకు 152 బస్సులు ఆర్టీసీ లో ఉండగా త్వరలోనే 448 బస్సులు మహిళా సమైక్య సంఘాల నుండి రానున్నాయని తెలిపారు. 2047 విజన్ లో ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లో రవాణా శాఖ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థగా ఆర్టీసీ ఎదగాలని ఆశించారు. బస్ స్టేషన్ ల ముందు ప్రైవేట్ వెహికిల్ లలో ప్రయాణికులను తరలిస్తే కేసులు బుక్ చేసి వాహనాలు సీజ్ అయ్యేలా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్టీసీ పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేకంగా ఆర్టీసీ స్కూల్ ఉండేలా ప్రభుత్వం తో మాట్లాడతానని తెలిపారు. సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఈడీలు మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు..

# రాహుల్ గాంధీ జర్మనీ పర్యటన

- **బిజెపి విమర్శలపై ప్రియాంక ఎద్దేవా**
- **మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే అంటూ విమర్శలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్10( వెలుతురు):** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళు_న్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్





విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. ాహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్విందర్ సింగ్ తెలిపారు.

# సంపాదకీయం.. రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను



తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# రేవంత్ రెడ్డి సంస్కరణల “దిశ” గత ప్రభుత్వంలో పతనమైన ఉన్నత విద్యకు పునర్జన్మా?



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు

తెలంగాణ రాష్ట్రంలో విద్యకు కొత్త దిశ చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, “ విద్యను విస్మరించడం ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు .. విద్యతోనే మనుగడ సాధ్యం” అనే స్పష్టమైన సందేశంతో ప్రజల్లోనే కాకుండా ముఖ్యంగా యువతలో అపూర్వమైన నమ్మకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచుతున్నారు. తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థులే అన్న విశ్వాసంతో, వారి సమస్యలను ప్రత్యక్షంగా వినడానికి ఉస్మానియా యూనివర్సిటీకి వస్తున్నాను అనడం, సంతోషదాయకం, తెలంగాణ ఉద్యమానికి పుట్టినిల్లు అయిన ఓయూలో విద్యార్థుల ప్రాథమిక సౌకర్యాలు, అకడమిక్ సమస్యలు, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండగా, వాటిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపేందుకు ముందుకు రావడం విద్యార్థులలో కొత్త ఆశను నింపుతోంది.
ఓయూలో హాస్టల్ గదుల పరిస్థితి, స్వచ్ఛత, తాగునీటి సౌకర్యాలు, మెస్ నాణ్యత, లైబ్రరీ ఆధునీకరణ, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి కీలక అంశాలన్నింటిని ప్రభుత్వం తక్షణ చర్యలతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం విద్యార్థులకు ఊరటనిచ్చింది. అకడమిక్ క్యాలెండర్ సమయానికి అమలు కావడం, పరీక్షలు %–% ఫలితాల్లో పారదర్శకత, తక్షణ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకం. యువత అభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధితో అనుసంధానించే ఈ నిర్ణయాలు విద్యకు ఇచ్చే ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి.
పీహెచ్డీ స్కాలర్లు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఫెలోషిప్ ఆలస్యం, ఫండింగ్ కొరత, గైడ్‌ల లేమి, రీసెర్చ్ ల్యాబ్ సమస్యలు వంటి అంశాలు పరిశోధనను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలను నేరుగా వినడానికి ముందుకొచ్చిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సమయానికి ఫెలోషిప్ విడుదల, ల్యాబ్‌ల ఆధునీకరణ, రీసెర్చ్‌కు ప్రత్యేక ఫండింగ్ కల్పన, గైడ్ – స్కాలర్ నిష్పత్తి సవరణ వంటి అంశాలపై ఆయన చూపుతున్న ఆసక్తి రాష్ట్రంలో పరిశోధన స్థాయిని మరింత పెంచే దిశగా ఉంది.
అలాగే కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు, గెస్ట్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న వేతనాలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ వంటి సమస్యలు కూడా తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, వారి బాధలను కూడా వినేందుకు ముఖ్యమంత్రి ముందుకొస్తున్నారని ప్రకటించడం ఉపాధ్యాయ వర్గంలో విశ్వాసాన్ని పెంచుతోంది. ఉన్నత విద్యను బలపరచాలంటే ఉపాధ్యాయుల స్థిరత్వం, గౌరవం, సురక్షిత వాతావరణం అత్యంత అవసరం.
ప్రభుత్వం ఈ దిశగా తీసుకుంటున్న చర్యలు ఓయూను మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్ర ఉన్నత విద్యా వ్యవస్థను మారుస్తాయని భావిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సందర్శన ద్వారా ముఖ్యమంత్రి పంపిన ప్రధాన సందేశం స్పష్టంగా ఉంది,విద్యార్థులు తెలంగాణ భవిష్యత్తు. వారి సమస్యల పరిష్కారం కేవలం వారి జీవితాలకే కాదు, రాష్ట్ర పురోగతికీ అత్యంత కీలకం. విద్య, పరిశోధన, ఉపాధ్యాయ వర్గం,ఈ మూడు స్థంభాలను బలపరచాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండటంతో, చదువుకున్న యువతకు తెలంగాణలో అవకాశాలు విస్తరించనున్నాయి.
ఈ సందర్శన కేవలం ఒక పర్యటన కాదు. ఇది విద్యను ప్రాధాన్యంగా చూసే ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు భవిష్యత్తులో తెలంగాణ విద్యా రంగాన్ని మరింత మార్చేందుకు పునాది పరంగా నిలుస్తాయి.
ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశ నుంచి ఇప్పటి వరకు ఉన్నత విద్యావ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నదనే వాస్తవాన్ని ఎవ్వరూ ఖండించలేరు. ఉమ్మడి రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన విద్యా, పరిశోధనా కేంద్రాలుగా నిలిచి, వేలాది మంది విద్యార్థులకు అవకాశాల దిశగా మార్గం చూపాయి. కానీ తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో విద్యా రంగం పట్ల గత ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం, విశ్వవిద్యాలయాలపై చూపిన అనాదరణ, నిధుల కొరత, నియామకాల నిలిపివేత, వీసీలను ఇష్టానుసారంగా నియమించుకోవడం, ఇన్చార్జ్ వీసీల పాలనను సంవత్సరాల తరబడి కొనసాగించడం వంటి అంశాలు ఈ విద్యా వ్యవస్థను పూర్తిగా పతనానికి గురిచేశాయి. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు సంస్కరణలు చేస్తామని పెద్ద ఎత్తున హామీలు ఇచ్చినా ఆ హామీలు వాడడానికి పనికొచ్చాయి, గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటించిన, ప్రభుత్వమే పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మార్చిన తీరు ఎంతో మంది యువతను నిరాశతో నింపింది.
తెలంగాణ సమాజం ఎంతో గౌరవించే ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు తమ పూర్వ వైభవాన్ని కోల్పోయి నిధుల కొరతతో, సిబ్బంది లోటుతో, పరిశోధన నిలిచిపోవడంతో మిగతా రాష్ట్రాల కంటే వెనుకబడినాయనే విమర్శలు వెల్లువెత్తాయి.
ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఉన్నత విద్యా రంగాన్ని పునర్నిర్మించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపడం ప్రారంభించారు. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షించడం ద్వారా వర్సిటీల సమస్యలను అర్థం చేసుకుని, సంస్కరణల దిశగా నిజమైన చర్యలు ప్రారంభించడం గత దశాబ్దంలో ఎన్నడూ చూడని పరిణామం. ఒకే సమయంలో పది సంవత్సరాలుగా నియామకాలు జరగకపోవడం వల్ల ఏర్పడ్డ బోధనా సిబ్బంది కొరతను పూడ్చేందుకు గవర్నర్ ద్వారా అక్టోబర్ 19న రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను నియమించడం, ఉన్నత విద్యామండలిని సిబ్బంది నియామకాలకు సిద్ధం కావాలని ఆదేశించడం వంటి చర్యలు ఉత్తేజాన్ని కలిగించాయి. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, పాఠ్య ప్రణాళికల్లో మార్పులు, పరిశోధనకు అవసరమైన వాతావరణం సృష్టించడం, అనుబంధ కళాశాలల మౌలిక సౌకర్యాల అభివృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం, విద్యా సంస్కరణలు నిజంగానే ప్రారంభమయ్యాయని ప్రతిపాదనలు వినిపించాయి.
కానీ ఈ కీలక దశలోనే విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి గత ఏడాది ఆగస్టులో స్పష్టంగా అన్ని వర్సిటీలకు సర్క్యులర్ పంపి, 60 సంవత్సరాలు నిండిన కాంట్రాక్టు అధ్యాపకులను కొనసాగించాలని ఆదేశించినప్పటికీ, ఆ ఉత్తర్వులు విశ్వవిద్యాలయాల చేతిలో అమలుకాకపోవడం ఆశ్చర్యకరం. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి ఆదేశాలతో వెలువడిన సర్క్యులర్‌ను నిర్లక్ష్యం చేయడం విశ్వవిద్యాలయాల నిర్వాహకుల ధికార వృత్తి ఎంతగా పెరిగిందో, గత దశాబ్దంలో ఏర్పడిన వ్యవస్థాపిత అవ్యవస్థ మరింతగా వేరైపోయిందో స్పష్టంగా చూపిస్తోంది. ఒప్పంద అధ్యాపకుల సేవలను అవసరం ప్రకారం కొనసాగిస్తున్న విశ్వవిద్యాలయాలే పదవీవిరమణ వయస్సు 60 నిండినప్పుడు వారిని అకస్మాత్తుగా పంపివేయడం, ఒక్కసారిగా బోధన ప్రభావితం కావడం, పాఠ్యాంశాలు పూర్తికాకపోవడం, విద్యార్థులకు ఇబ్బందులు కలగడం,ఈ సమస్యలన్నీ కేవలం నిర్వహణ లోపం వల్లే ఉత్పన్నమవుతున్నాయి. ఒకవైపు విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అధ్యాపకులు 24 శాతం మాత్రమే ఉండగా, మిగతా పాఠ్యభారం మొత్తం కాంట్రాక్టు అధ్యాపకులే మోస్తున్నారు. మరోవైపు వీరి వయోపరిమితిని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెంచాల్సిన అవసరం ఉన్నప్పుడు, వర్సిటీ నిర్వాహకులు ఉద్దేశపూర్వకంగా లిఖిత ఆదేశాలను పక్కనబెట్టి తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల విద్యార్థులే నష్టపోతున్నారు.
వాస్తవానికి గత పదేళ్లలో విశ్వవిద్యాలయాల్లో నియామకాలు జరగకపోవడం వలన ఏర్పడిన బోధనా లోటును మాత్రమే కాకుండా పరిశోధనలో ఏర్పడిన ఖాళీని కూడా ఈ కాంట్రాక్టు అధ్యాపకులే పూరిస్తున్నారు. అందుకే అధ్యాపక సంఘాలు ప్రభుత్వం దగ్గరకు మొగ్గచూపి, వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని స్పష్టంగా సూచించాయి. పరిశోధన, బోధన రెండు రంగాల్లోనూ సీనియర్ అధ్యాపకుల అనుభవం అత్యవసరం. వారు ఉన్నప్పుడు విభాగాలు స్థిరంగా నడుస్తాయి. తక్కువ జీతంతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను సేవలో కొనసాగించకుండా ఉన్నత విద్యను బలోపేతం చేస్తామని అనుకోవడం వాస్తవానికి అసాధ్యం.
జీతభత్యాలు రెగ్యులర్ అధ్యాపకులకు మూడు లక్షలు దాటుతుంటే, కాంట్రాక్టు అధ్యాపకులకు ఇచ్చే 50 – 60 వేల జీతం మధ్య ఉన్న వ్యత్యాసం ఎంతో మంది ప్రశ్నిస్తున్నారు. అదే పని, అదే బాధ్యతలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒక్కరికి అన్యాయం జరుగుతుండడం విద్యా వ్యవస్థలో ఉన్న అసమానతలకే నిదర్శనం.
విశ్వవిద్యాలయాల పతనానికి కారణం కేవలం నియామకాలు లేకపోవడమే కాదుబీ నిధుల కొరత కూడా ప్రాథమిక కారణం. తెలంగాణ రాకముందు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దాదాపు 5000 – 8000 రూపాయల మధ్య ఉన్న కోర్సుల ఫీజును దాదాపు 45,000 రూపాయలుగా పెంచడం, పీహెచ్‌డీ ఫీజులు 4000 రూపాయల నుంచి సుమారు 25,000 రూపాయలుగా పెరగడం, సాధారణ కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్య దాదాపు అసాధ్యం అయిందని చెప్పడానికి స్పష్టమైన ఉదాహరణలు. పైగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు ఇచ్చిన అనుమతులతో ఉన్నత విద్యను పూర్తిగా మార్కెట్ కేంద్రిత రంగంగా మార్చేశారు. అవి సాధారణ కుటుంబాల విద్యార్థులకు అందుబాటులో లేని ఖరీదైన విద్యాసంస్థలుగా మారాయి. పరిశోధన, ఆవిష్కరణలు, సామాజిక అంశాలపై అధ్యయనం,ఈ సమస్యలన్నీ నిర్వహణ లోపం వల్లే ఏర్పడతాయి, కానీ అవే శిథిలమైతే పరిశోధన అవకాశాలు కూడా తగ్గిపోతాయి.
ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై అధిక బాధ్యత ఏర్పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశమై, సిబ్బంది కొరతలపై, మౌలిక సౌకర్యాల అవసరాలపై, పేద విద్యార్థుల సమస్యలపై వివరాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. వర్సిటీలకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి, సిబ్బంది నియామకాలను వేగవంతం చేసి, గత దశాబ్దంలో జరిగిన నష్టాన్ని పూడ్చడమే ఉన్నత విద్యను పునరుద్ధరించే మార్గం.
పరిశోధనకు ఆర్థిక సహాయం అందించడం, సామాజిక రంగం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం వంటి ప్రజల జీవనం ప్రభావితం చేసే అంశాలపై వర్సిటీలు పరిశోధనలు చేయడానికి ప్రభుత్వ మద్దతు అవసరం. శాస్త్రీయ పరిశోధనలు దేశాల అభివృద్ధికి పునాది. వర్సిటీలు బలపడితేనే సమాజం బలపడుతుంది.
పరిస్థితి ఇంత క్లిష్టంగా ఉన్న దశలో కూడా విశ్వవిద్యాలయాల కొంతమంది నిర్వాహకులు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా ఉండటం అత్యంత విచారకరం. ఈ ధోరణి కొనసాగితే ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు అర్ధాంతరంగా ఆగిపోతాయి. గత ప్రభుత్వ కాలంలో వీసీల నియామకాల్లో జరిగిన రాజకీయ జోక్యం, అనుకూల వ్యక్తులను మాత్రమే పదవుల్లో ఉంచడం, దాంతో ఏర్పడిన అంతర్గత బలహీనతలు ఇప్పటికీ ఉన్నత విద్య వ్యవస్థను వేధిస్తున్నాయి. నిధుల దుర్వినియోగం, కోర్సుల ఫీజుల పెంపు, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలు వర్సిటీ విద్యను విద్యార్థులకు దూరం చేశాయి.
కొత్త ప్రభుత్వానికి ఉన్నత విద్య పునరుద్ధరణలో ఎదురవుతున్న సవాళ్లు చాలా ఉన్నాయి. అయితే ప్రభుత్వం చూపుతున్న సంకల్పం, విద్యా రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టడం, విశ్వవిద్యాలయాలను పునర్నిర్మించాలనే తపన స్పష్టంగా కనిపిస్తున్నాయి. కానీ ఈ సంకల్పం ఫలించాలంటే ఆదేశాలు కేవలం ఫైళ్లలో కాకుండా నేలమీద అమలుకావాలి. వర్సిటీ నిర్వాహకులు, ఉపకులపతులు, విభాగాధిపతులు తమ బాధ్యతను గుర్తించి సంస్కరణలకు సహకరించే దిశగా ముందుకు రావాలి. విద్యను రాజకీయ ప్రయోజనాలకు బలి చేయకుండా, విద్యార్థుల భవిష్యత్తును కేంద్రంగా ఉంచి నిర్ణయాలు తీసుకోవాలి. విశ్వవిద్యాలయాల అభివృద్ధి రంగంలో వచ్చే దశాబ్దం తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.
ఒక రాష్ట్రం అభివృద్ధి విద్యతోనే సాధ్యం. ఉన్నత విద్య నాణ్యంగా ఉంటేనే పరిశోధనలు అభివృద్ధి చెందుతాయి. పరిశోధనలు బలపడితేనే సమాజ సమస్యలకు పరిష్కారాలు వస్తాయి.
కాబట్టి ఏ విశ్వవిద్యాలయం అయినా రాజకీయాలకు దూరంగా ఉండి, విద్యార్థుల భవిష్యత్తుకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయకపోవడం అనేది కేవలం నియమాల ఉల్లంఘన మాత్రమే కాదు, పేద విద్యార్థుల హక్కులకు విరోధం. కాంట్రాక్టు అధ్యాపకుల సేవలను కొనసాగించకుండా వర్సిటీలు తమ మనోగత నిర్ణయాలు తీసుకుంటే, వాటి వల్ల బోధనలో సమస్యలు పెరుగుతాయి. పరిశోధన కేంద్రాలు మూతబడతాయి. కోర్సులు నిలిచిపోతాయి. విద్యార్థులు తమ భవిష్యత్తు పై అనిశ్చితిలో పడతారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించలేని ధోరణి.ప్రస్తుత ప్రభుత్వ సంస్కరణలు అమలు కావడానికి సమయం పడుతుందేమో కానీ వాటి దిశ సరైనదని విద్యార్థుల్లో కూడా ఆశ కలుగుతోంది. అయితే విశ్వవిద్యాలయాల అధికారులు ప్రభుత్వానికి అడ్డంకులు కాకుండా సహకరించాలి. విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, సమాజ పురోగతి, ఇవన్నీ బలమైన విశ్వవిద్యాలయాలపై ఆధారపడి ఉంటాయి. తెలంగాణ విశ్వవిద్యాలయాలు తమ గత వైభవాన్ని తిరిగి పొందాలి, మరియు అది విధానాలను నిజాయితీగా, స్వార్థపూరిత ఉద్దేశ్యాలు లేకుండా, విద్యార్థులు మరియు సమాజం పట్ల నిబద్ధతతో అమలు చేసినప్పుడు మాత్రమే జరుగుతుంది.

# సంక్షేమ హాస్టల్లో చదువుతున్న హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులు చెల్లించండి

**- మంత్రుల నివాసంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈరోజు మంత్రుల నివాస ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెస్ బకాయిలు నెలలు గడుస్తున్న విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు సరైన పోషకాహారం అందడం లేదని ఎనిమిది నెలల నుంచి బకాయిలు చెల్లించకపోవడం సరి కాదన్నారు.కాస్మెటిక్ చార్జెస్ జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన బిల్లులు ట్రెజరీలో సబ్మిట్ చేసి రెండు నెలలకు పైగా అవుతున్నా కూడా ఇప్పటివరకు విద్యార్థుల అకౌంట్లో డబ్బులు పడలేదనీ పార్ట్ టైం వర్కర్లకు 12,196 రూపాయల జీతం ఉంటుంది. వీరికి కూడా మే జూన్ జూలై మూడు నెలలకు బడ్జెట్ ఇచ్చిన హెడ్ ఆఫ్ ఎకౌంట్ ఇన్ వ్యాలిడ్ అని వస్తున్నదన్నారు.విద్యార్థులను వర్కర్లను వార్డెన్లను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## శివ సాయి నగర్ లో పాడైన రోడ్లకు ప్రత్యామ్నాయంగా సీసీ రోడ్లు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ



**కుషాయిగూడ, డిసెంబర్ 10 వెలుతురు:**
వర్షాలు, బాక్స్ డ్రైన్ నిర్మాణ పనుల ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న శివ సాయి నగర్ అంతర్గత రోడ్ల స్థానంలో కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెల్లడించారు.బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా ట్రాఫిక్‌ను కాలనీలోకి మళ్లించడంతో భారీ వాహనాల రద్దీ పెరిగి, రోడ్లు గుంతలు గుంతలుగా మారిన నేపథ్యంలో వాటిని కొత్తగా నిర్మించాలని కోరుతూ చర్లపల్లి కాలనీల సమాఖ్య (సీసీఎస్), శివ సాయి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యేకు సమర్పించారు. సంఘం అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాలు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా పాడైన రోడ్ల పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో సీసీఎస్, శివ సాయి నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, సాయిబాబా, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో మహిళా ఉద్యోగుల నిరసన కొనసాగింపు

**- జీతాల పెంపు కోసం షాహీ ఎక్స్‌పోర్ట్స్ ఉద్యోగుల ఆందోళన మూడో రోజుకు చేరుకుంది**



**నాచారం,డిసెంబర్ 10 వెలుతురు:**
మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ నియోజకవర్గం నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న షాహీ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మహిళా ఉద్యోగుల నిరసన కార్యక్రమం మూడో రోజుకి చేరుకుంది. ఉద్యోగులు గత కొంతకాలంగా జీతాలు పెంచాలని యాజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో ఈ నెల 8వ తేదీ నుండి ఆందోళన ప్రారంభించారు. రోజూ వందలాది మంది మహిళా కార్మికులు కంపెనీ గేటు ఎదుట శాంతియుతంగా ధర్నాలో భాగస్వాములు అవుతున్నారు. నిరసనలో పాల్గొన్న ఉద్యోగినులు మాట్లాడుతూ"ప్రస్తుత ఖర్చులకు మా జీతాలు సరిపోవటం లేదు. పెరుగుతున్న ధరలు, గృహ వసతి వ్యయాలు, ప్రయాణ ఖర్చులు దృష్ట్యా జీతాల్లో పెంపు తప్పనిసరి. యాజమాన్యం మా సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. కంపెనీ యాజమాన్యం, కార్మిక విభాగ అధికారులు పరిష్కారం కోసం జోక్యం చేసుకుని చర్చలు జరపాలని ఉద్యోగులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరసన కార్యక్రమం కొనసాగుతుందని మహిళలు తెలిపారు.ఈ నిరసనతో నాచారం ఇండస్ట్రియల్ ఏరియా పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ ఎలాంటి విఘాతం లేకుండా ఉద్యోగులు ప్రశాంతంగా తమ డిమాండ్లను వినిపిస్తున్నారు.

## సంక్రాంతి సందర్బంగా చైనా మాంజా విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

**- స్థానిక వ్యాపారులు దొంగచాటుగా నిషేధిత మాంజా విక్రయం - పౌరుల భద్రతకు పెరుగుతున్న ముప్పు**

**కాప్రా, డిసెంబర్ 10 వెలుతురు:**
సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సందర్భంగా గాలిపటాల కోసం ఉపయోగించే నిషేధిత చైనా మాంజా మళ్లీ మార్కెట్లలోకి చేరుతుండటంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా కొందరు వ్యాపారులు దొంగచాటుగా ఈ నిషేధిత దారాన్ని విక్రయిస్తున్నారని తెలిపారు.ఇప్పటికే ఈ మాంజా కారణంగా పలువురు నిరపరాధులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గతంలో ఒక మిలిటరీ అధికారి గాలిపట దారంతో మెడ కోసుకుని మృతి చెందడం, ఇటీవలే హైదరాబాద్‌లో మరో వ్యక్తి ప్రాణాపాయం నుంచి బయటపడిన ఘటన ప్రజల్లో భయాందోళనకు గురిచేస్తోంది. పక్షులు, ద్విచక్ర వాహనదారులు, చిన్న పిల్లలు ఈ మాంజా వల్ల తీవ్ర ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ, కొన్ని చోట్ల విక్రయం సునాయాసంగా జరుగుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంలో ప్రజలు తమ మనవిని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు అందిస్తూ "చైనా మాంజా విక్రయించే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని, పండుగ కాలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి" అని కోరుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని చర్యలు తీసుకుంటే, ప్రజల ప్రాణాలు, పక్షుల ప్రాణాలు, రోడ్డు భద్రత పరిరక్షించబడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ







**చర్లపల్లి, డిసెంబర్ 10 వెలుతురు:**
చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీరామ్ ఫుడ్స్ కార్యాలయంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తులను అలరించింది. శ్రీరామ్ బేకరీ, స్వీట్స్ అధినేత కట్కూరి సుధా విజయకుమార్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలు ఉట్టిపడాయి.శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి నిర్వాహకులు ఎంఎల్. ప్రసాద్ నేతృత్వంలో అయ్యప్ప భక్తిగీతాలు ఆలపించగా, "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో శ్రీరామ్ ఫుడ్స్ ప్రాంగణం మార్మోగింది. వేదపండితులు వీరేశం శర్మ పూజాకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో బండే గౌడ్, నాదం, విజయ్‌కుమార్, కె. యాదిరెడ్డి, కట్కూరి బుచ్చిరెడ్డి, ముకుంద రెడ్డి, బద్దం ప్రవీణ్ రెడ్డి, నీలా కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, సాంబశివుడు, అరవింద్, కొండల్ రెడ్డి, నల్లోల్ల కనకయ్య, పణిరాజు, వెంకటేష్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ హెచ్‌బీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన

**- 1.38 కోట్ల వ్యయంతో 14 ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం**





మీర్పేట్, డిసెంబర్ 10 వెలుతురు : మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజిజన్ పరిధిలోని పలువురు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఈ రోజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మొత్తం ?1,38,60,000 అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పనుల ప్రారంభ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, డివిజన్ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తాం. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ, "డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. అభివృద్ధి పనులకు నిరంతర సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు" అని చెప్పారు.

ఎమ్మెల్యే ప్రారంభించిన పనుల వివరాలు:

1. లక్ష్మీనగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ దగ్గర – 6 లక్షలు
2. ఇంద్రనగర్ ఫేజ్–1 రోడ్ నెం.2 – 6.20 లక్షలు
3. క్రైస్ట్ గాస్పల్ చర్చ్, రాజీవ్ నగర్ – 10 లక్షలు
4. నవోదయ నగర్ మసీదు ఎదురు గల్లీ – 6 లక్షలు
5. మంగాపురం NCL అపార్ట్మెంట్ – 10 లక్షలు
6. మంగాపురం జగదీష్ అన్న గల్లీ – 11.50 లక్షలు
7. అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ఎదురు గల్లీ – 17 లక్షలు
8. వసంతరెడ్డి స్వీట్ హౌస్ గల్లీ – 10 లక్షలు
9. వెంకటేశ్వరనగర్ రేషన్ షాప్ గల్లీ – 9 లక్షలు
10. తిరుమలనగర్ ఎక్స్టెన్షన్ హనుమాన్ ఆలయం ఎదురు గల్లీ – 6.20 లక్షలు
11. తిరుమలనగర్ రేషన్ షాప్ గల్లీ – 16.50 లక్షలు
12. కృష్ణా నగర్ రోడ్ నెం.3, వీరబ్రహ్మం ఆలయం గల్లీ – 14 లక్షలు
13. ఎన్‌టిఆర్ నగర్ పెట్రోల్ పంపు గల్లీ – 10 లక్షలు
14. నరసింహనగర్ ఎనం మహేష్ గల్లీ – 6.20 లక్షలు

ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లారెడ్డి, ఇక్బాల్, అరిఫుద్దీన్, వీరభద్రరావు, మల్లేశ్ గౌడ్, బోదాసు రవి, వెంకట్, మురళి, నరసింహ గౌడ్, కృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ, చక్రవర్తి, దాసు, కిరణ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# చక్రిపురం డివిజన్‌కు 'కుషాయిగూడ డివిజన్'గా పేరు మార్చాలని డిమాండ్

**- స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కుషాయిగూడ వాసుల వినతి**





**కాప్రా, డిసెంబర్ 10 వెలుతురు:**
జీహెచ్ఎంసీ పరిధిలో డివిజన్ల పునర్విభజనలో భాగంగా చర్లపల్లి డివిజన్‌ను రెండు భాగాలుగా విభజించిన విషయం తెలిసిందే. వాటిలో ఒకటికి చర్లపల్లి డివిజన్‌గా, మరొకదానికి చక్రిపురం డివిజన్‌గా నామకరణం చేశారు. అయితే ఈ కొత్త పేరుపై కుషాయిగూడ ప్రాంత ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చక్రిపురం పేరును మార్చి, స్థానిక ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా కుషాయిగూడ డివిజన్ గా పేరు పెట్టాలనే డిమాండ్‌తో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుషాయిగూడ గ్రామ యువకులు కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఈరోజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల భావాలను గౌరవిస్తున్నామనీ, ఈ విషయాన్ని వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పేరు మార్పు ప్రక్రియను చేపట్టేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల డిమాండ్‌పై త్వరలోనే అధికార యంత్రాంగం నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయని సమాచారం.



ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 10:
మండలం తరోడ వద్ద కారు బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన ముగ్గురి యువకుల మృతదేహాలను రిమ్స్ మార్చురీలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.



# ఆదరించి గెలిపిస్తే.. అభివృద్ధి ఏంటో చూపిస్తాం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్
- లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**
జిల్లాలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జైనథ్, తరోడ, అనంత పూర్, దీపాయి గూడ కూర





.గ్రామాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల తరఫున ప్రచారం చేపట్టారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మంచి



నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో గ్రామాల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు. బిజెపి నాయకులు చిలుకూరు జ్యోతి రెడ్డి. రాకేష్ . ముకుంద.. కరుణాకర్ రెడ్డి. రాందాస్...గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల ముఖచిత్రాన్ని మార్చింది మోదీ ప్రభుత్వమే...

- దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో కనీస వసతులు కరువు...
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో సర్పంచుల బతుకులు ఆగమయ్యాయి..
- గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం... బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 10:**
దశాబ్దాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దుస్థితులు ఉన్నాయని, 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పంచాయతీల పటిష్టత, గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసి, గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ళు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి , ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిందేమీలేదని విమర్శించారు. గ్రామాల్లోని మహిళల ఆత్మగౌరవం కోసం ఆలోచన చేయలేని స్థితిలో కాంగ్రెస్ పాలన కొనసాగిందన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలను ఏర్పాటు చేయడంలో దశాబ్దాల కాంగ్రెస్ సర్కార్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలను, గ్రామాలను పటిష్టం చేయడానికి కేంద్రంలోని మోదీ సర్కార్ ఎంతో కృషి చేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో, గ్రామాల రూపురేఖలు మార్చే ఆశయంతో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు , వీధి దీపాలు , సెంట్రల్ లైటింగ్ , డంపింగ్ యార్డ్ , స్మశాన వాటికలు , అంగన్వాడి కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు , రైతు వేదిక లాంటి ఎన్నో ప్రధానమైన పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మహిళలు ఆత్మగౌరవంతో జీవించడానికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, కట్టెల పొయ్యి బాధల నుండి మహిళలకు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని తీసుకో వచ్చిన ఘనత మోది ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో ఆడుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఇస్తే , ఆ నిధులను పక్కదారి పట్టించిన చరిత్ర గత కెసిఆర్ సర్కార్ కి ఉందని విమర్శించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వచ్చాయని తెలిపారు. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్లను ఆదుకుంటామని , గ్రామ పాలన వ్యవస్థను గాడిలో పెడతామని ఊదరగొట్టు మాటలు చెప్పిందే తప్ప ఆచరణలో చేసిందేమీ లేదన్నారు. అప్పుల పాలైన సర్పంచుల బాధలను పట్టించుకోకుండా, రెండేళ్లుగా గ్రామ పాలనా వ్యవస్థను గాలికి వదిలేసి, పంచాయతీలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా గ్రామాలను కాంగ్రెస్ సర్కార్ గోసపెట్టిందన్నారు. రెండేళ్ల కాలంగా గ్రామపంచాయతీలకు



ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు కేంద్రం నుండి రావాల్సిన నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుంది తప్ప పంచాయతీల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు, పంచాయతీ సిబ్బంది వ్యయ, నిర్వహణలు సర్దుబాటు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సొమ్ము ఒకరి దైతే సోకు మరొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం ఉందని , పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో జరిగిన పనులకు నేటి కాంగ్రెస్ , గత బిఆర్ఎస్ లు తమ క్రెడిట్ అని గొప్పలు చెప్పుకొని ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ అభ్యర్థులకు ఓటు వేయడం దండగని , బిజెపి అభ్యర్థులకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ మాయమాటలకు గ్రామ ప్రజలు మోసపోకుండా , జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని , ఆ దిశగా పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామాలలో వందల కోట్ల నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని , అందుకే పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు

- సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ యాకూబి హలీం





**గుండాల, డిసెంబర్ 10 (వెలుతురు):**
గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో కత్తెర గుర్తుతో బరిలోకి దిగిన సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ యాకూబి హలీం ప్రచారాన్ని ఇంటింటికీ తిరుగుతూ జోరుగా కొనసాగిస్తున్నారు. గ్రామ పెద్దలను, యువతను, మహిళలను కలుసుకుంటూ మాట్లాడుతూ యాకూబి హలీం స్పష్టంగా చెప్పారు,"నన్ను గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాను. సేవే నా లక్ష్యం!" ఓటర్లను ఉద్దేశించి ఆయన ప్రతిజ్ఞ చేశారు,'కత్తెర గుర్తుకు ఓటేయండి.. అత్యధిక మెజార్టీతో గెలిపించండి' "గ్రామానికి శక్తివంచన లేకుండా సేవ చేస్తాను" ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండాల మండలం గంగాపురంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**గుండాల, డిసెంబర్ 10 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాళీ మంజుల ఆంజనేయులు ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. గ్రామ ప్రజలను సమావేశం చేస్తూ ఆమె మాట్లాడుతూ, "నన్ను గెలిపించండి%ౌ% గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా సేవ చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ, గ్రామ ఆడబిడ్డల భద్రతకు అండగా ఉంటాను ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తాను ఆడపిల్ల పుడితే ప్రతి కుటుంబానికి ?5,000 డిపాజిట్ 10వ తరగతి టాపర్లకు ప్రత్యేక బహుమతులు అని సేవామూలక హామీలు వెల్లడించారు. గ్రామం కోసం తాను నిలబడి ఉన్నానని, "మీ ఓటు నా శక్తి%ౌ% మీ అభివృద్ధి నా బాధ్యత" అని అభిప్రాయపడ్డారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ధారా సైదులు, దూది గాని నాగరాజు, అల్వాల్ వెంకన్న, కాళీ ఆంజనేయులు, అల్వాల్ మహేష్, దయ్యాల పద్మ, చంద్రగిరి విజయ, అలవాల ప్రమీల తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ –I,II మరియు సామాజిక శాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ, ప్రపంచ ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 10 ని మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని ,అదేవిధంగా భారత పౌరులు స్వేచ్ఛగా వారి యొక్క హక్కులను అనుభవించే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని దానికి అనుగుణంగా ప్రభుత్వాలు మానవ హక్కులు కాపాడడం కోసం చట్టాలు కూడా చేశాయని, ఎవరు కూడా ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా తమ హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం. అనిత, టి.శ్రీనివాసులు, డాక్టర్ కిషన్, డాక్టర్ లక్ష్మీనీలిమ, డాక్టర్ సునీత, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాచమల్ల శ్రీను, జి. నరేష్, ఏ. ఆంజనేయులు, రాధిక తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ



**గుండాల వెలుతురు డిసెంబర్ 10:**
అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆహ్వానిస్తూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ,యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సూదగాని హరికృష్ణ గౌడ్,మానవ హక్కుల కమిటీ గుండాల మండల చైర్మన్ సోమనారాయణ,వైస్ చైర్మన్ మోహన్, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఆవుల సురేందర్,మానవ హక్కుల కార్యవర్గ సభ్యుడు అల్వాల్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు."ప్రతి విద్యార్థి తన హక్కులు,బాధ్యతలు తెలుసుకుని సమాజానికి సేవ చేయాలి".


# అక్రమ వేలం పాట పై తిరగబడ్డ అభ్యర్థి

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 10:**



చొప్పదండి మండలం పెద్ద కురుమ పల్లె గ్రామపంచాయతీ వేలంపాట ద్వారా ఏకగ్రీవం చేశారనీ అక్రమ పద్ధతిలో జరిగిన ఏకగ్రీవ ఎన్నికను తక్షణమే ఎన్నిక రద్దు చేయాలని పెద్ద కుర్మ పల్లె సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తోట్ల జమున జిల్లా ఎన్నికల అధికారి కరీంనగర్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే చొప్పదండి మండలంలో మొదటి విడత జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో చొప్పదండి మండలం లో పెద్ద కుర్మ పల్లె గ్రామపంచాయతీకి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేయాగా గ్రామ పెద్దలు వేలంపాట నిర్వహించారు. దీనితో 20 లక్షల రూపాయలు చెల్లించి మావురం సుగుణ అనే అభ్యర్థి సర్పంచి పదవినీ దక్కించుకోగా గ్రామ పెద్దలు మిగతా ఇద్దరు అభ్యర్థులను విత్డ్రా చేయించారు. గ్రామానికి చెందిన కొందరు పౌరులు రెండు జిల్లా రెండు రోజుల కిందనే జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా ఎస్సై ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించి ఫిర్యాదుదారులను వాపస్ పంపారని ఆరోపణలు వెల్లువెత్తాయి తాజాగా మరొకసారి తాజా మాజీ సర్పంచ్ తొట్ల గంగ మల్లయ్య కోడలు మొన్న సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తోట్ల జమున కరీంనగర్ ఆర్డీవో కు , జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వేలం వేస్తున్న ఈ వేలం పాటల విధానాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు


# ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు




**నల్గొండ డిసెంబర్ 10 వెలుతురు:**
ఉమ్మడి నల్గొండ జిల్లా లో మొత్తం 28 మండలాలు,630 గ్రామ పంచాయతీలు,5,594 వార్డు సభ్యులకు ఎన్నికలు.45 గ్రామ పంచాయతీలు,816 వార్డు సభ్యులు ఏకగ్రీవం.రేపు 585 గ్రామ పంచాయతీలు,4,732 వార్డు సభ్యులకు ఎన్నికలు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 5,714 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు.ఎన్నికల విధుల్లో 15,689 మంది సిబ్బంది పాల్గొంటారు అని ఎన్నికల అధికారి తెలిపారు.

# సర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి



**గుండాల, డిసెంబర్ 10 (వెలుతురు):**
గుండాల మండలంలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన అభ్యర్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి రూపాయి ఖర్చు నమోదు చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి మేరకే ఎన్నికల ఖర్చు చూపించాలని ఆయన సూచించారు. నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు తమ సందేహాలు, సూచనలు ఎన్నికల అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, వివిధ గ్రామాల సర్పంచ్లు, పోటీదారులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,డిసెంబర్10( వెలుతురు):**
అమీర్‌పేటలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. మైత్రీవనంలోని శివమ్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కోచింగ్ సెంటర్‌లోని బ్యాటరీలు పేలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. ప్రమాద సమయంలో వెంటనే కోచింగ్ సెంటర్లలోని విద్యార్థులందరినీ బయటకు పంపించారు.

## ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత ప్రచారం

- ఆరుట్ల గ్రామంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచింది రైతులకు భూములు పంచింది సిపిఎం పార్టీ
- సిపిఎం పార్టీ అభ్యర్థి సపవట్ లలిత సిపిఎం పార్టీ నాయకులు



**మంచాల వెలుతురు డిసెంబర్ 10:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి సపవట్ లలిత సిపిఎం పార్టీ నాయకులు వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ కి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే లేరు అని వివిధ పార్టీల నాయకులు హేళన చేసిమాట్లాడారు అలాంటి నాయకులకు సర్పంచ్ ఎన్నికల్లో మా ఓటు బ్యాంక్ ఏమిటో చూపిస్తాం అని అన్నారు ఆరుట్ల గ్రామంలో సిపిఎం పార్టీ పేద ప్రజల కోసం పోరాటం చేసి భూములు పంచింది సిపిఎం పార్టీ పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంచింది సిపిఎం పార్టీ సిపిఎం పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తుంది అన్నారు ఆరుట్ల గ్రామ ప్రజలు సిపిఎం పార్టీ అభ్యర్థిని ఆదరించి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి న్యాయవాది మంకు మురళి పుల్లగళ్ల గోపాల్ మార బుగ్గ రాములు నూకం రవి ముది రాజ్ ఏర్పుల వీరేశం బద్దు విజయ్ కుమార్. మద్దెల కృష్ణ గౌడ్ బోయపల్లి అంజయ్య జోగు శేఖర్ ఆనపాటి గణేష్ పూజారి రాజు ముదిరాజ్ ఆరుట్ల 14 వార్డుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మనిపాటి శోభ కుమార్ 7వ వార్డులో ప్రచారం

- ప్రజలు ఆదరించి సర్పంచిగా వార్డు సభ్యులుగా గెలిపిస్తే గ్రామం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం
- సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభా కుమార్ 7వ వార్డు అభ్యర్థి రావుల జంగయ్య



**మంచాల వెలుతురు డిసెంబర్ 10:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్, 7వ వార్డు అభ్యర్థి రావుల జంగయ్య మద్దతుగా బిజెపి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున గడప గడపకు వెళ్లి సర్పంచి అభ్యర్థి గుర్తు కత్తెర ఏడవ వార్డు గుర్తు స్టూల్ గుర్తు కు జోరుగా ప్రచారం నిర్వ హించారు గ్రామంలోని ప్రతివార్డ్ లో బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకుల ప్రచారం జోరందుకుంది ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ 7వ వార్డ్ అభ్యర్థి రావుల జంగయ్య మాట్లాడుతూ ప్రజలు ఆదరించి మాకు ఓటు వేసి గెలిపించాలి అని అ న్నారు సర్పంచ్ ఎన్నిక ల్లో గెలిస్తే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం ఈ కార్యక్రమంలో,మంచాల మాజీ సహకార సంఘం చైర్మన్ ముద్దు సికిందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ.మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్,మాడుగుల కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కొంగర వెంకట్ రెడ్డి పాండాల జంగయ్యగౌడ్,బిఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పున్నంరాము, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జానీపాషా, మెండు వెంకట్ రెడ్డి కొంగర శేఖర్ రెడ్డి లొంగరీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎస్. మహిపాల్ ఎన్నిక

- కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాల దిశగా పిలుపు...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలు ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మెదక్ పట్టణం లో జయప్రదంగా జరిగాయి. ఈ మహాసభల్లో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడం జరిగింది, అనంతరం మూడవ రోజు సీఐటీయూ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికైన కమిటీలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జహీరాబాద్ సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వాటికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల సాధనకు, సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, సిఐటియు రాష్ట్ర మహాసభలలో తీసుకున్న కర్తవ్యాల అమలుకు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. సిఐటియు నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతుందని కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## అంత్వార్ గ్రామ సర్పంచిగా గెలిపించండి



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 10:**
సంగారెడ్డి జిల్లా :- అంత్వార్ గ్రామ సర్పంచిగా కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని గ్రామ సర్పంచ్ అభ్యర్థి సంగమేశ్వర పటేల్ (బస్సు పటేల్) అన్నారు. బుధవారం గ్రామంలోని వివిధ వార్డులో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తను సర్పంచ్ గా గెలిచిన అంతరం గ్రామంలో ప్రతి ఆడపిల్ల పెళ్లికి రూపాయిలు 11,000 రూపాయలు, ఎవరింట్లోనైనా అనుకోకుండా అశుభ కార్యాలు జరిగితే రూపాయలు 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తానన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పడుతోపాటు యువకులకు క్రీడారంగంలో తగిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానన్నారు కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేఖాపూర్‌లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నేత ఉజ్వల్ రెడ్డి పర్యటన

- హజ్రత్ షేక్ షాహ్ బుద్దీన్ షహీద్ టర్కీ (రహ్) దర్గాలో జియారత్, అభివృద్ధిపై కీలక హామీలు...
- గ్రామ ఫండ్లకు కృషి - శెట్టి నర్సింలుకు మద్దతు కోరిన నాయకులు...
- పెండింగ్ రహదారి పనులను త్వరలో పూర్తి చేస్తామని భరోసా...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్ గ్రామాన్ని తెలంగాణ ప్రభుత్వ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉజ్వల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి తదితరులు మంగళవారం సందర్శించారు. మొదట గ్రామంలోని హజ్రత్ షేక్ షాహ్ బుద్దీన్ షహీద్ టర్కీ (రహ్) దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో సమావేశమై గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ అవసరాలకు తగిన నిధులను ప్రభుత్వం నుండి తీసుకువచ్చేందుకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి శెట్టి నర్సింలును విజయవంతం చేయాలని నాయకులు ప్రజలను కోరారు. శేఖాపూర్ అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా జహీరాబాద్ నుంచి శేఖాపూర్ వరకు పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను తక్షణమే పురోగతిలోకి తీసుకురావడానికి సంబంధిత టెండర్లపై ఒత్తిడి తీసుకుని పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శేఖాపూర్ గ్రామ అభివృద్ధి తమ ప్రాధాన్యతలో భాగమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ ఇమామ్ పటేల్, నారాయణ గౌడ్, మొహమ్మద్ అరీఫ్, తుకారాం, షేక్ అలీ, మొహమ్మద్ ఖుర్షీద్‌తో పాటు కాంగ్రెసు తరపున పోటీలో యున్న వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, శేఖాపూర్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- ఘనంగా అంతర్జాతీయ దినోత్సవం డాక్టర్ డిగ్గే బాబు



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 10 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మానవ హక్కులను కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% దేశంలో ప్రతి వ్యక్తి హక్కులను రక్షించడం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందరికీ చేరేలా చూడడం మన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం సమాజం మొత్తం చైతన్యంతో ముందుకు రావాలని, అన్యాయానికి గురయ్యే వారికి చట్టపరమైన రక్షణ అందించడంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. విభిన్న వర్గాల ప్రజలు, యువతలో హక్కులపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, అంతర్జాతీయ దినోత్సవాలు ఈ భావనను మరింత బలపరుస్తాయని చెప్పారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం, రక్షణ అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్, ఆనంద్, ఎం. ఏ ఖైసర్, సురేష్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రచారం

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- గత పదవీకాలంలో చిరస్మరణీయ అభివృద్ధి పనులు చేశాను
- సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్



**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:**
మండల కేంద్రమైన కొల్చారంలో బుధవారం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్ తన కార్యకర్తలు, నాయకులతో కలిసి జోరుగా ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ముందుగా స్థానిక వీరభద్ర ఆలయం శివాలయాలలో దర్శనం చేసుకుని ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని వాడలలో తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రితం సారి సర్పంచ్ గా చేసినప్పుడు తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలుసు నన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో చిరస్మరణీయంగా గుర్తుండే అభివృద్ధి పనులు చేశానన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం తో పాటుపంచాయతీ భవనానికి మరమ్మత్తులు, పంచాయతీ భవనం ముందు సిసి రోడ్డు విశాలమైన గద్దెల నిర్మాణం, దసరా పండుగ సమయంలో ఆయుధ పూజా స్థలంలో ప్రహరి నిర్మాణం, మార్కెట్ స్థలం



ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేశామన్నారు. రెండవసారి ప్రజలు తనను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులతో గ్రామాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నింగోల చెన్నయ్య, చిన్న రాములు, పాండుర వెంకటేశం, అరికెల నాగయ్య, ఆశన్న గారి అంజయ్య, నేరళ్ల చంటయ్య, దుర్గా ప్రసాద్ గౌడ్, చింతల గారి కృష్ణ, ఎండుగుల కృష్ణ, ప్రవీణ్, భాస్కర్, ఆయా వార్డుల అభ్యర్థులు, కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పోటీ దారులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

- ఎంపీడీవో రఫీ కున్నిసా



**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:**
స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపీడీవో రఫీకున్నీసా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్చారం లోని రైతు వేదికలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం విధించిన నియమ నిబంధనలను పోటీదారులకు వివరించి అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ చారి తో పాటు ఇతర ఎన్నికల అధికారులు ఉన్నారు.




## మానవత్వం చాటుకున్న డాక్టర్ డి ఓం ప్రకాష్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 10 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళకు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓం ప్రకాష్ మానవత్వం చాటుకున్నారు. ఒక బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన మహిళను చూసిన డాక్టర్ ఓం ప్రకాష్ వెంటనే స్పందించారు. సంఘటనా స్థలంలోనే నిలిచి చరవాణి ద్వారా అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, బాధితురాలిని మెరుగైన చికిత్స కోసం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంలో ఆయన చేసిన సేవను గుర్తించిన స్థానికులు డాక్టర్ ఓం ప్రకాష్‌కు అభినందనలు తెలియజేశారు.

## కోహీర్ మండలంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పర్యటన

- బీఆర్ఎస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం...



**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 10:**
స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని పర్షపల్లి, బడంపేట్, మానియరపల్లి, ఖానాపూర్, కొత్తూరు గ్రామాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పలువురు గ్రామ ప్రముఖులు, పార్టీ కీలక నాయకులు ఆయనతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి పనులను వివరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలకు గెలుపు కోసం దిశానిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధి మాత్రమే తమ లక్ష్యమని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మరింత పురోగతికి దారితీయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న "కాట సుధాశ్రీనివాస్ గౌడ్"



**పటాన్ చెరు వెలుతురు డిసెంబర్ 10:**
పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధాశ్రీనివాస్ గౌడ్ గారు స్వామి వారి బ్రహ్మోత్సవానికి హాజరై దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.

# ఓటేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి....

- పల్లె ప్రగతికి పాటుపడుతోంది... పైసలిస్తోంది మోదీ ప్రభుత్వమే
- మన గ్రామంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేపట్టినవే
- రైతు వేదిక నుండి స్మశాన వాటిక దాకా నిధులన్నీ మోదీ ఇచ్చినవే
- రోడ్లకు, వీధి లైట్లకిస్తున్న పైసలన్నీ కేంద్రం నుండి వస్తున్నవే
- కమ్యూనిటీ హాళ్లు, బోర్ వెల్స్ నిర్మాణం కోసం నిధులిస్తున్నా...
- బడి పిల్లలకు సైకిళ్లు...ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్స్ కు రూ.కోట్లు తీసుకొచ్చిన
- గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది "గాడిద గుడ్డు" మాత్రమే
- పచ్చని పల్లెలలకు పైసా ఇయ్యకుండా, చేసిన పనులకు బిల్లులియ్యకుండా సర్పంచులు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చింది బీఆర్ఎస్సే
- గ్రామాల అభివృద్ధికి పైసలిస్తున్న బీజేపీ బలపర్చిన అభ్యర్థులకే ఓటేసి గెలిపించండి
- పచ్చని పల్లెలకు పైసా ఇయ్యకుండా చిచ్చు పెడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పాలంటే... ఆ పార్టీలు బలపర్చిన ఓడించండి
- కరీంనగర్ పార్లమెంట్ గ్రామీణ ఓటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు











శరవేగంగా కొనసాగుతున్న కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 10:**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఓటేసే ముందు ఒక్క క్షణం ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు విజప్తి చేశారు. పల్లె ప్రగతికి పాటుపడుతోంది... పైసలిస్తోంది మోదీ ప్రభుత్వమేనని, ఇప్పటి వరకు గ్రామాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేపట్టినవేనని స్పష్టం చేశారు. రైతు వేదిక నుండి స్మశాన వాటిక దాకా, రోడ్ల నిర్మాణం మొదలు వీధి దీపాల దాకా ఆఖరికి గ్రామాల్లో జరిగే పారిశుధ్య పనులకు సైతం కేంద్ర నిధులే వెచ్చిస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి గత 2 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది "గాడిద గుడ్డు" మాత్రమేనని విమర్శించారు. పచ్చని పల్లెలలకు పైసా ఇయ్యకుండా, చేసిన పనులకు బిల్లులియ్యకుండా సర్పంచులు ఆత్మహత్య చేసుకునే దుస్థితికి తెచ్చింది బీఆర్ఎస్సేనని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి పైసలిస్తున్న బీజేపీ బలపర్చిన అభ్యర్థులకే ఓటేసి గెలిపించి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించాలని విజప్తి చేశారు. పచ్చని పల్లెలకు పైసా ఇయ్యకుండా చిచ్చు పెడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పాలంటే... ఆ పార్టీలు బలపర్చిన అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. "దేశాభివృద్ధికి గ్రామాలే మూల స్తంభాలు. గ్రామాలను అభివృద్ధి చేస్తేనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి మనస్ఫూర్తిగా ఆచరిస్తున్న మహానేత మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీని బలపర్చి వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మరికొన్ని గంటల్లో పంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులతోపాటు తాను క్రుషిని వివరిస్తూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

## ముఖ్యాంశాలు...

### మన గ్రామం అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలు...

రైతు వేదిక నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చింది.
పల్లె ప్రక్రుతి వనానికి రూ. 4 లక్షల 23 వేలు ఖర్చు చేసింది.
స్మశాన వాటిక నిర్మాణానికి రూ.11 లక్షల 13 వేలు చెల్లించింది.
డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రూ.2 లక్షల 50 వేలు ఇచ్చింది.
నర్సరీల కు రూ.1 లక్షా 56 వేలు ఇచ్చింది.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.12 లక్షలు చెల్లించింది.
ఇంటింటికీ మరుగుదొడ్డి కోసం... రూ.12 వేలు ఇచ్చింది.
ప్రభుత్వం పేదలకు కట్టించే ప్రతి ఇంటికి రూ.1 లక్షల 20 వేలు మోదీ ప్రభుత్వమే ఇస్తోంది.
ప్రతి రైతుకు ఎరువుల సబ్సిడీ పేరిట ఒక్కో ఎకరానికి రూ.18 వేల 600ల సబ్సిడీ ఇస్తోంది.
రేషన్ కార్డు ద్వారా ప్రతి ఏటా రూ.8 వేల విలువ చేసే బియ్యాన్ని ఉచితంగా అందిస్తోంది.
పేదలకు రూ.2వేల 800 ల విలువ చేసే గ్యాస్ కనెక్షన్ ను ఫ్రీగా ఇవ్వడంతోపాటు ప్రతి సిలిండర్ పై రూ.200 సబ్సిడీ ఇస్తోంది.
మన ఊరిలో వెలిగే వీధి దీపాల, హైమాస్ట్ లైట్ల పైసలు కేంద్రమే ఇస్తోంది.
ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని కల్పిస్తూ కనీస వేతనాలను చెల్లిస్తూ ప్రతి పేదవాడిని ఆదుకుంటోంది మోదీ ప్రభుత్వమే.
మన ఊరిలో ప్రధానమంత్రి సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ ద్వారా రోడ్లను నిర్మిస్తోంది మోదీ ప్రభుత్వమే
మన ఊరిలో ప్రతి పేదవాడికి నయాపైసా ఖర్చు లేకుండా బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయించి బ్రోకర్ల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాల నగదును జమ చేస్తోంది మోదీ ప్రభుత్వమే
జాతీయ రహదారుల నిర్మాణానికి వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తోంది మోదీ ప్రభుత్వమే...
అన్ని గ్రామపంచాయతీ భవనాలకు నిధులిచ్చింది కేంద్రమే.
అంగన్వాడి కేంద్రాలకు నిధులిస్తోంది కేంద్రమే.
ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, పల్లె దవఖానాల నిర్మాణ నిధులు కూడా కేంద్రానివే.

### కేంద్రం ద్వారా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం మీ బండి సంజయ్ తెచ్చిన నిధుల వివరాలు...

కరీంనగర్ నుండి వరంగల్ NH563 – 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు 2146.86 కోట్లు....శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది రోడ్డు నిర్మాణ పనులు పూర్తై ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.

ఎల్కతుర్తి నుండి సిద్దిపేట (NH-765DG) రోడ్డు విస్తరణ పనులు 578 కోట్లు... త్వరలోనే ఈ రోడ్డు పనులు పూర్తి కావొస్తున్నాయి. వచ్చే ఏడాదిలో ఈ రోడ్డు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాబోతోంది.

కరీంనగర్ నుండి జగిత్యాల NH563 – 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు 1900 Cr....భూసేకరణ, కోర్టు కేసులు, చిక్కు ముడులన్నీ అధిగమించాం. కొద్దిరోజుల్లోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించబోతున్నాం.

### సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా రోడ్ల నిర్మాణానికి తెచ్చిన నిధులివే...

కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల కల్పన నిధి (CRIF) కింద పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్, మానకొండూరు, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాల్లోని పలు మండలాలకు అనుసంధానంగా రూ.219.5 కోట్లతో 150.7 కిలోమీటర్ల పొడవుతో 12 రోడ్డు పనులు చేపట్టినం.
మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా 23 మండలాల్లోని మారుమూల గ్రామాలకు రోడ్లు మరియు బ్రిడ్జిలు వేసేందుకు రూ. 116 కోట్లు మంజూరు చేయించినం. ఆయా గ్రామాల్లో మొత్తం 191.49 కిలోమీటర్ల పొడవుతో 32 రోడ్ల నిర్మాణం చేపట్టిన. అందులో భాగంగా...
గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ అయిన మానేరు నదిపై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం రూ.77 కోట్లు మంజూరు చేయించిన.
అర్నకొండ-మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.50 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించిన.
వేములవాడ-సిరికొండ రోడ్డు నిర్మాణానికి రూ.23 కోట్ల మంజూరు చేయించి పనులు ప్రారంభించిన.
కరీంనగర్ జిల్లాలోని విలాసాగర్ మీదుగా కోరేపల్లి నుండి తనుగుల వరకు రూ.10 కోట్ల వ్యయంతో 7 కి.మీ మేరకు రోడ్డు నిర్మాణం.
కరీంనగర్ జిల్లాలోని చల్లూరు నుండి కేశవపట్నం వరకు రూ.25 కోట్ల నిధులతో సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
కరీంనగర్ జిల్లాలోని బావుపేట్ (ఆసిఫ్‌నగర్) నుండి ఫకీర్‌పేట నుండి కురిక్యాల రోడ్డు వరకు రూ.24 కోట్లతో 16 కి.మీల మేరకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
కరీంనగర్ జిల్లాలోని తాడికల్ నుండి యరడపల్లె వరకు రూ.13.5 కోట్లతో 9.కి.మీల మేరకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
కరీంనగర్ జిల్లాలోని ఇందుర్తి నుండి సుందరగిరి వరకు రూ.15 కోట్ల వ్యయంతో10 కి.మీల మేరకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి నుండి గోవిందారం వరకు రూ.20 కోట్ల వ్యయంతో 15 కి.మీల మేరకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
జగిత్యాల జిల్లాలోని NH-63 నుండి రంగపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో 10.28 కి.మీ మేరకు రోడ్డు నిర్మాణం.
జగిత్యాల జిల్లాలో మల్లియాల్ నుండి పెగడపల్లి వరకు రూ.20 కోట్ల వ్యయంతో 14.41 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణం.
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెద్దలింగాపూర్ నుండి బద్దెనపల్లి, రామన్నపల్లి , బస్వాపూర్ మీదుగా రూ.20 కోట్ల వ్యయంతో 14 కి.మీ మేరకు రోడ్డు నిర్మాణం
రాజన్న సిరిసిల్ల జిల్లా మల్లారెడ్డిపేట మీదుగా లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో 10.2 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణం.
సిద్దిపేట జిల్లాలోని ఇందుర్తి నుండి హుస్నాబాద్ వరకు రూ.24 కోట్లతో 16 కి.మీల మేరకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం.
సిద్దిపేట జిల్లాలోని PWD రహదారి శనిగరం నుండి సుందరగిరి వరకు రూ.18 కోట్లతో 12 కి.మీల మేరకు రోడ్డు నిర్మాణం.
నా పేద, మధ్య తరగతి ప్రజల కోసం నేను చేసిన మచ్చుకు కొన్ని సేవా కార్యక్రమాలివి...
ప్రభుత్వ, శిశు మందిర్ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 'మోదీ గిఫ్ట్' పేరుతో ఉచితంగా 20 వేల బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేసిన.
అతి త్వరలోనే ప్రభుత్వ స్కూళ్లలో 9వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను అందించబోతున్నా.
వచ్చే విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ స్కూళ్లలో 1 నుండి 6వ తరగతి వరకు చదువుకునే పిల్లలందరికీ 'మోదీ కిట్' పేరుతో నోట్స్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, జామెట్రీ బాక్స్ సహా బ్రాండెడ్ స్కూల్ బ్యాగ్ ను అందించబోతున్నా.
ప్రతి ఊరిలో వివిధ సామాజిక వర్గాలు నిర్మించే కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నా వంతుగా ఎంపీ లాడ్స్ నిధులిచ్చిన.
ప్రతి ఊరిలో బోర్లు వేసుకునేందుకు అవసరమైన మేరకు ఎంపీ లాడ్స్, సీఎస్సార్ నిధులు అందించిన
పేద, మధ్య తరగతి ప్రజలు టెస్టుల కోసం కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి రూ.3 కోట్ల విలువైన అంబులెన్సులు, ఎక్సరే మిషన్ సహా మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించిన. వేములవాడ, హుస్నాబాద్, హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.5 కోట్ల విలువైన అత్యాధునిక మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందించిన.
కరీంనగర్, సిరిసిల్ల మెడికల్ కాలేజీల విద్యార్థుల కోసం ఉచితంగా బస్సు సౌకర్యం. ఆయా మెడికల్ కాలేజీ హాస్టళ్లలో వాటర్ ప్లాంట్స్, ఫ్యాన్లు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసిన.
కరంనగర్ పార్లమెంట్ పరిధిలో వందలాది స్కూళ్లలో ఫర్నీచర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించిన.

*చివరగా పంచాయతీ ఓటర్లను కోరేదొక్కటే... పనిచేసే వాళ్లకు పట్టం కట్టండి. మన గ్రామాభివృద్ధికి నిధులిస్తున్న మోదీ నాయకత్వంలోని బీజేపీ బలపర్చిన అభ్యర్థులను బలపర్చండి. నయాపైసా ఇయ్యకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాజకీయాలు చేస్తూ పచ్చని పల్లెల్లో చిచ్చు పెడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే... ఆయా పార్టీలు బలపర్చిన అభ్యర్థులను మీ విలువైన ఓటు అనే ఆయుధంతో ఓడించండి.*

**భారత మాతాకీ జై.... జై శ్రీరాం**





2.వేములవాడ, జమ్మికుంట, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ.5 కోట్ల విలువ చేసే అత్యాధునిక మెడికల్ ఎక్విప్ మెంట్లను అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

# ఇందిరమ్మ చీరల్లో కమిషన్ల కక్కుర్తి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు**



**వరంగల్, డిసెంబర్10( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమిషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించిన సర్పంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీల అమలులో విఫలమయ్యారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పేరుతో ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం చేసిందన్నారు. రైతు బంధు, భరోసా పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి సర్పంచి అభ్యర్థి ప్లలెల పావనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బియ్యాల నళినీదేవి, మాజీ సర్పంచి ఫీర్నాకి రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్, సోమేశ్వర్ రావు, ధీరజ్ రావు, పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- ఏకగ్రీవ ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే భేటీ**

**వికారాబాద్, డిసెంబర్10( వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులతో బుధవారం తన నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 పంచాయతీలు ఏకగ్రీవం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సదుపాయం, గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. పరిగి మీదుగా రైల్వే ట్రాక్ ఏర్పాటుకు సర్వే పూర్తయిందని, త్వరలోనే ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించండి

**- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



**మంచిర్యాల, డిసెంబర్10( వెలుతురు):**
బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తాండూర్ మండలం బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ మద్దతు తీసుకొని పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం మంగళవారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు.బీఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన వాగ్దానాలు మర్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. మరోమారు బూటకపు వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని దుర్గం చిన్నయ్య కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు, తదితరులున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యల వల్ల కాంగ్రెస్ సర్కారుపై రైతులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం రాత్రి తాండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దత్తాత్రేయ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. బెల్లంపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే ప్రజలు గుర్తు చేస్తున్నారని, కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్ లో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు

**హుజురాబాద్ డిసెంబర్10( వెలుతురు):**
హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన వీరుడు పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. 1860 నుండి 1900 కాలంలో బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న అప్పటి నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి పోరాడిన ధీశాలి పండుగ సాయన్న అని అన్నారు. సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్ హుడ్ సాయన్న అని కొనియాడారు. అంతేకాకుండా ప్రత్యేక బీసీ సామ్రాజ్యం కోసం సామాజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బీసీల సామ్రాజ నిర్మాణానికి క ృషి చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, ప్రజాసంఘాల నాయకులు సొల్లు బాబు, వేల్పుల రత్నం, తులసి లక్ష్మణమూర్తి, ఖలీద్ హుస్సేన్, ముక్క రమేష్, ఇప్పకాయల సాగర్, ఉప్పు శ్రీనివాస్, కేఆర్ బిక్షపతి, న్యాయవాది కామణి సమ్మయ్య, మమునూరు ప్రవీణ్, ఎర్రబోజు నారాయణ, అనగోని శ్రీనివాస్, బత్తుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాణిగంజ్ ఆర్టీసీ డిపో లో 65 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం

**- హైదరాబాద్ నగరంలో 373 కొత్త కాలని రూట్లకు నేటి నుండి ఆర్టీసీ బస్సులు ప్రారంభం**
**- దాదాపు 7 లక్షల మందికి మెరుగుపడనున్న ప్రజా రవాణా**
**- రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ నీ మరింత విస్తరిస్తాం**
**- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నాం**
**- ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:
హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని తెలంగాణ ఆర్టీసీ మరింత విస్తృతం చేస్తుంది. అందులో భాగంగా ఈరోజు నగరంలో రాణిగంజ్ డిపో వేదికగా 65 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హైదరాబాద్ లోనే 2800







ఎలక్ట్రిక్ బస్సులు నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఆర్టీసీ దశల వారీగా బస్సులు ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం TGSRTC మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 810 EV బస్సులను నడుపుతోంది.వీటిలో 300 బస్సులు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ నగరాల్లో తిరుగుతున్నాయి.ఈరోజు 65 E-మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల ప్రవేశంతో పాటు, జనవరి చివరి నాటికి మరో 175 EV బస్సులు అందనున్నాయి.దీంతో నగరంలో మొత్తం 540 EV బస్సులు అందుబాటులోకి వస్తాయి.ఒక వైపు ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకుంటూనే అంతే వేగంతో వాటి మౌలిక సదుపాయాలు ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు జరుగుతుంది.ఈ 65 ఎలక్ట్రిక్ బస్సులు ప్రజల సౌలభ్యం కోసం

సికింద్రాబాద్ – కొండాపూర్ – 14 బస్సులు
సికింద్రాబాద్ – ఇస్నాపూర్ – 25 బస్సులు
సికింద్రాబాద్ – బోరబండ – 8 బస్సులు
సికింద్రాబాద్ – రామాయంపేట – 6 బస్సులు
సికింద్రాబాద్ – గచ్చిబౌలి – 8 బస్సులు
సికింద్రాబాద్ – మీడియాపూర్ ఐ రోడ్డు – 4 బస్సులు
నడవనున్నాయి

ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టడంలో
తెలంగాణ రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. పర్యావరణ నిర్వహణ, కార్యాచరణ సామర్థ్యం మరియు ఆధునిక ప్రజా రవాణాలో కార్పొరేషన్ ప్రమాణాలను నిర్దేశిస్తోంది.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో, రియల్ టైమ్‌లో అమర్చబడి ఉంటాయి.ట్రాకింగ్, విశాలమైన సీటింగ్ మరియు మెరుగైన యాక్సెసిబిలిటీ ఫీచర్లు, మెరుగైన ప్రయాణ అనుభవాన్ని నిర్ధారిస్తాయి.రాణిగంజ్ డిపోలో ప్రారంభోత్సవం కేవలం కొత్త వాహనాల చేరికను మాత్రమే కాకుండా, తెలంగాణ పౌరుల పరిశుభ్రమైన భవిష్యత్తు వైపు అడుగును సూచిస్తుంది.ఈ అదనపు 65 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం వలన నగరంలో శబ్ద స్థాయిలను తగ్గించడం



, కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చు.అధిక శక్తి సామర్థ్యం కారణంగా సంస్థపై తక్కువ నిర్వహణ ఖర్చులు అవుతాయి. శబ్ద రహిత మరియు సున్నితమైన ప్రయాణంతో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచవచ్చు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఇంటిగ్రేటెడ్ ITS (ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్) ఉంటుంది.అగ్ని ప్రమాదాల గుర్తింపు మరియు నిరోధక వ్యవస్థ (FDSS) ఏర్పాటు చేయడం జరిగింది..36 సీట్లతో సౌకర్యవంతమైన సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. ప్రయాణీకుల సౌకర్యాలైన అనౌన్స్‌మెంట్ సిస్టమ్, రియల్-టైమ్ ట్రాకింగ్, డిజిటల్‌గా ప్రదర్శించబడిన గమ్యస్థాన బోర్డులు, USB ఛార్జింగ్ మరియు వృద్ధులు మరియు వికలాంగుల కోసం మోకాలి/ర్యాంప్‌లు అందుబాటులో ఉన్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రవాణా శాఖ తరుపున ఆర్టీసీ రాణిగంజ్ నుండి 65 బస్సులు ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. ఈరోజు నుండి నగరంలో 373 కొత్త కాలని రూట్లకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకోసం గత 3 నెలలుగా కొత్త రూట్లపై సర్వే జరిగింది.దీని ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 7 లక్షల మందికి అదనంగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎక్కడెక్కడ అవసరమున్నాయో స్థానిక ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఐటీ కారిడార్ లో ఐటీ ఉద్యోగులకు అవసరమైన బస్సులు నడిపించడానికి సిద్ధంగా ఉన్నామని సొంత వాహనాలు , క్యాబ్ లకు దూరంగా ఉంచడం వల్ల ట్రాఫిక్ ను తగ్గించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ,ఉద్యోగ నియామకాలు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ఈవి పాలసీ స్క్రాప్ పాలసీ తీసుకొచ్చింది. ఆర్టీసీ యాత్రదానం కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు. ఇప్పటికే హైదరాబాద్ ,కరీంనగర్ , నిజామాబాద్ , నల్గొండ , సూర్యాపేట లలో ఈవీ బస్సులు నడుస్తున్నాయనీ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహా లక్ష్మి పథకం ప్రారంభం చేసుకొని 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ప్రారంభించుకున్నామని ఆర్టీసీ డ్రైవర్ ,కండక్టర్, శ్రామిక్ ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని వారందరికీ అభినందనలు తెలియజేశారు.ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు ఉచితంగా,8500 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని చేశారనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాల్లో ఇప్పుడున్న 40 శాతం బస్సులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఆర్టీసీ లో కొత్తగా డ్రైవర్లు , కండక్టర్ లు ,శ్రామిక లు వస్తున్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ఆర్టీసీ బస్సులను మహిళను యజమానులను చేసిందనీ కొనియాడారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం ,ప్రయాణికుల భద్రత అంశాలుగా పని చేస్తుంది. ఆర్టీసీ నూతన బస్ డిపో ల ఏర్పాటు , బస్ స్టేషన్ ల అభివృద్ధి చేసుకుంటున్నామని తెలియజేశారు. 65 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభం వల్ల నగరంలో ఆర్టీసీ మరింత విస్తృత సేవలు అందిస్తుందని ఎండీ నాగిరెడ్డి తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో 2400 కొత్త బస్సులు వచ్చాయని తెలిపారు. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు ప్రతి రోజు ఒక టన్ను కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిస్తుందని నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం వల్ల కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి,,స్థానిక కార్పొరేటర్ సుచరిత రెడ్డి , ఈడి లు ,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఎంపిలకు నేడు మోడీ విందు

**- ఉభయ సభల్లో వ్యూహంపై చర్చించే అవకాశం**

**న్యూఢిల్లీ,డిసెంబర్10( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలకు తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈ విందు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఉభయసభల్లో పరస్పర సహకారం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని పటిష్ఠం చేయడంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఎన్డీయే విస్తృత ఎజెండా, ప్రస్తుత సమావేశాల్లో ప్రభుత్వ ఎజెండాపై ప్రధాని ఈ సమావేశంలో ఎంపీలతో ప్రస్తావిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ అంశం కూడా విందు సమావేశంలో ప్రస్తావనకు రావచ్చని తెలుస్తోంది. సీనియర్ మంత్రులు, ఎ÷-లోర్ లీడర్లు, భాగస్వామ్య పార్టీల ఎంపీలు ఈ విందులో పాల్గొంటారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల కోసం అనుసరించాల్సి వ్యూహంపై కూడా ఎన్డీయే భాగస్వాములతో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. శ్చిమబెంగాల్‌లో ఇప్పటికే పార్టీ సంస్థాగత కార్యక్రమాలను బీజేపీ ముమ్మరం చేసింది. ఇందులో



భాగంగా డిసెంబర్ 20న పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటిస్తారని, నడియా జిల్లాలో పబ్లిక్ ప్రోగ్రాంలో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా బీజేపీ బెంగాల్ నాయకత్వంతో వ్యూహాత్మక సమావేశాలను కూడా మోదీ నిర్వహించనున్నారు. సంస్థాగత సన్నద్ధతను సమీక్షించనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో పశ్చిమబెంగాల్‌లో నాలుగు నుంచి ఆరు పరివర్తన్ యాత్రలు నిర్వహించేందుకు కూడా బీజేపీ సన్నాహాలు చేస్తోంది. మోదీ స్వయంగా ఒక యాత్రలో పాల్గొంటారు.

# టీడీపీ వర్సెస్ రిపబ్లిక్..



**ముంబై, డిసెంబర్ 10, ( వెలుతురు)**

దేశీయ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో వారం రోజులుగా విమానాలు నడపడం లేదు. షెడ్యూల్‌లో గందరగోళం కారణంగా.. విమానాలు నిలిచిపోయాయి. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. టికెట్ చార్జీల చెల్లింపు విషయంలోనూ జాప్యం చేస్తోంది. ఈ క్రమంలో ఇండిగో విమానాల సమస్యలు దేశవ్యాప్తంగా గందరగోళానికి దారితీసినప్పుడు టీడీపీ నాయకుడు దీపక్ రెడ్డి రిపబ్లిక్ టీవీ డిబేట్‌లో మంత్రి నారా లోకేష్ పేరు తెచ్చి విషయాన్ని సంక్లిష్టం చేశారు. ఏపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేని అంశంలో డిఫెన్సివ్ వాదనలు చేయడం పార్టీకి నష్టం కలిగించింది. అర్నబ్ గోస్వామి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా విషయాన్ని మలుపు తిప్పడం సమస్యను మరింత పెంచింది.టీడీపీ నేతలు అర్నబ్ జర్నలిజం, ఛానల్ నాణ్యతపై విమర్శలు మొదలుపెట్టి సోషల్ మీడియాలో బాయ్‌కాట్ పిలుపు ఇచ్చారు. గతంలో కష్టకాలంలో రిపబ్లిక్ టీవీ టీడీపీకి మద్దతుగా నిలిచి, చంద్రబాబు అరెస్టు సమయంలో లోకేష్‌కు జాతీయ మీడియాలో వేదిక కల్పించింది అర్నబ్ గోస్వామినే. తాజాగా రిపబ్లిక్ టీవీపై చర్చ పెట్టడం అర్నబ్‌కు కోపం తెప్పించింది.బాయ్‌కాట్ ప్రకటనకు అర్నబ్ కోపం వచ్చింది. దీంతో చంద్రబాబు, లోకేష్, కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడును నిలదీశారు. ఇండిగో సమస్యకు కేంద్ర విమానయాన శాఖ వైఫల్యమే కారణమని టీడీపీ భావిస్తున్నప్పటికీ, అర్నబ్ టాపిక్ మలుపు తిప్పి బీజేపీని కాపాడుతున్నారని విమర్శలు వచ్చాయి. లోకేష్ అమెరికాలో ఉండటం వల్ల స్పందన లేకపోవడం వివాదాన్ని మరింత పెంచింది.ఈ సంఘటన టీడీపీ నేతలు అనవసర విషయాల్లో తలదూర్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది. రిపబ్లిక్ టీవీ వంటి మీడియాతో సంబంధాలు గతంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, స్వయం గోల్‌లు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయి. ప్రజలకు సమస్యలు తెలిసినప్పటికీ మీడియా పోరులు రాజకీయ లాభం ఇవ్వవు.

# కేటీఆర్ పాస్ , ఫెయిలా...

**హైదరాబాద్, డిసెంబర్ 10, ( వెలుతురు)**

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయింది. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై



అందరూ విశ్లేషిస్తారు. కానీ ప్రతిపక్ష పనితీరును కూడా విశ్లేషించాలి. తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఉంది. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే అంత బలం సాధించుకుంది. మరి రెండేళ్లలో తన బలాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ను ఇరుకున పెట్టగలిగిందా.. ప్రజాదరణను పెంచుకునే ప్రయత్నం చేసిందా అంటే దిక్కులు చూడాల్సిందే. కేసీఆర్ పూర్తిగా రెండేళ్లుగా ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన బాధ్యతను కేటీఆర్ తీసుకున్నారు. కానీ రేవంత్ కు సీఎం పదవి ఎలా కొత్తగా అనిపిస్తుందో..కేటీఆర్‌కు విపక్ష పదవి అలాగే అనిపిస్తోంది. ఆయన ఆన్ లైన్ నాయకుడు అయ్యారు. ఆఫ్ లైన్ లో మాత్రం ఇంకా తాను సమర్థుడినని నిరూపించుకోలేకపోయారు.రేవంత్ రెడ్డిని తన సమకాలికుడిగా చూసేందుకు కేసీఆర్ రెడీగా లేరు. అదే సమయంలో ఆయనకు ఆరోగ్యం కూడా సహకరించడం లేదని చెబుతున్నారు. అందుకే ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు. అయితే పార్టీలో సమస్యలు రాకుండా ప్రతిపక్ష నేతగా తానే వ్యవహరిస్తున్నారు. కానీ బాధ్యతలు మాత్రం కేటీఆర్ తీసుకున్నారు. పార్టీని నడుపుతూ.. ప్రభుత్వంపై పోరాటాన్ని చేయాల్సిన బాధ్యత తీసుకున్నారు. రెండేళ్లుగా ఆయన పోరాడుతూనే ఉన్నారు.కానీ కేసీఆర్ లాంటి నేత రోల్ తీసుకున్నప్పుడు మెప్పించాలంటే చాలా కష్టం. అదే జరుగుతోంది. ఆయన కేసీఆర్ ను మరిపించలేరు.. ప్రజలకు ప్రత్యామ్నాయ నేత అనే నమ్మకం కూడా కలిగించలేకపోతున్నారు. దానికి సాక్ష్యం.. రెండు అసెంబ్లీ స్థానాలను కోల్పోవడం.. లోక్ సభలో ప్రాతినిధ్యం సాధించలేకపోవడం.బీఆర్ఎస్ ఓడిపోయాక..కేటీఆర్ ఓ స్థిరనిర?యానికి వచ్చారు. తమకు యూట్యూబ్ చానళ్లు లేకే ఓడిపోయామని అన్నారు. ఆయన తప్పుగా ..లోపంగా భావించిన దాన్ని సరి చేసుకున్నారు. భారీ ఖర్చుతో యూట్యూబ్,సోషల్ మీడియా చానళ్లు రన్ చేస్తున్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో వీరందరూ కలిసి ఇక ఏముంది బీఆర్ఎస్ గెలుచుడే అని ప్రచారం చేశారు. చివరికి ఏమయింది.. పాతిక వేల ఓట్ల తేడాతో బీఆర్ఎస్ ఓడిపోయింది.అది రియాలిటీ. సోషల్ మీడియాతోనే రాజకీయాలు చేస్తే.. తనను తాను మోసం చేసుకున్నట్లు అయింది. గ్రౌండ్ లో పరిస్థితిని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. మొత్తం రెండేళ్ల రాజకీయం అలాగే నడిచింది. తాము ఇంకా ప్రతిపక్ష పాత్రను పోషించతడం లేదని ఓ సందరరేలో జగదీష్ రెడ్డి కూడా నేరుగానే చెప్పారు.రేవంత్ %ౌా%కేసీఆర్ ను ఓడించారు. ఆ విషయం గుర్తు పెట్టుకునే ఆయనకు కౌంటర్ రాజకీయాలు చేయాలి. అంతే కానీ తక్కువ అంచనా వేసి.. ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టి..తిట్టించేసి రాజకీయాలు చేస్తే మిస్ ఫైర్ అవుతాయి. సీఎంవోలో కోవర్టుల్ని పెట్టుకుని సమాచారం తెప్పించుకుంటే బండి నడిచిపోదు. రేవంత్ కింది ఎదిగిన రాజకీయ నేత. ఆయన జాక్ పాట్ కొట్టి రాలేదు. ప్రతి దశలోనూ కిందకు కొడితే..పైకి ఎదిగి వచ్చారు. కేటీఆర్ కు ఎప్పుడూ అలాంటి స్ట్రగుల్ రాలేదు. వస్తేనే నాయకత్వ లక్షణాలు బయటపడతాయి. అలాంటి అవకాశం ఇవ్వాలని కూడా రేవంత్ అనుకోవడంలేదు. అదే ఆయన తెలివి. కేటీఆర్ ఈ విషయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ రెండేళ్లలో ఆయన తన వ్యహాల ప్రకారం రాజకీయాలు చేశానని అనుకుంటూ ఉండవచ్చు కానీ ఆయన చేసింది రేవంత్ రెడ్డి తరపున రాజకీయమేనని అనుకోవచ్చు.

# ప్రశాంత వాతావరణంలో సర్పంచ ఎన్నికలు

**- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత**

**జగిత్యాల,డిసెంబర్ 10, ( వెలుతురు)**

ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత సూచించారు. అధికారుల సూచనలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ బీఎస్.లత తెలిపారు. మొదటి విడత మెట్‌పల్లి మండలంలో జరిగే సర్పంచ్ ఎన్నికల ఎన్నికల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పోలీస్ బృందాలను నియమించినట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను బిగించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్‌నీతూ, పురపాలక కమిషనర్ మోహన్, తదితరులు ఉన్నారు.

# ముసాయిదా విత్తన చట్టం 2025 లో రైతుల ప్రయోజనం దృష్ట్యా చేర్చవల్సిన/మార్చాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేసిన ప్రభుత్వం

## - మంత్రి తుమ్మల

**- ముసాయిదాలో బయో సేఫ్టీ వారసత్వ విత్తనాలకు డిజిటల్ సీక్వెన్స్ ఇన్ఫర్మేషన్ చేర్చాలని సూచన**

**- నకిలి విత్తనాల వలన కలిగే పంట నష్ట పరిహారం విషయంలో స్పష్టత కోసం సూచన**

**- విత్తన చట్టం 2025 భారత రైతాంగం శ్రేయస్సుకు బాటలు వేయాలి**





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విత్తన ముసాయిదా చట్టం – 2025 పై అభ్యంతరాలను డిసెంబర్ 11 లోపు రాష్ట్రాలు తెలపాలని కోరగా, అందుకనుగుణంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమావేశమై తుది నివేదిక రూపకల్పనలో చేర్చాల్సిన / చట్టంలో మార్చాల్సిన అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు విత్తనోత్పత్తి కీలమని, సాంప్రదాయ మరియు స్వదేశీ రకాలు సహా అధిక-నాణ్యత గల విత్తనాల సాగు మరియు సంరక్షణలో వేలాది మంది రైతులు భాగస్వాములుగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి వారి సహకారం చాలా ముఖ్యమైనది అయినప్పటికీ, విత్తన రైతులు తరచుగా అధికారిక గుర్తింపు లేకపోవడం, లోపభూయిష్ట ఒప్పంద నిబంధనలు, సరైన పరిహారం అందకపోవడం వంటి ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. గత పదేళ్ళ కాలంలో విత్తనోత్పత్తి సమస్యలతో పాటు, ముఖ్యంగా పత్తి, మిరప, మొక్కజొన్న మరియు కూరగాయలు పండించే రైతులు నకిలీ, నాసిరకం, అనుమతి లేని మరియు అధిక ధర కలిగిన విత్తనాల వ్యాప్తి కారణంగా నష్టాలను చవిచూశారు. నాణ్యత లేని హైబ్రిడ్ మరియు బిటి విత్తనాల లభ్యత, విత్తనాలు మరియు ఇన్‌పుట్ ఖర్చులు బాగా పెరగడంతో కలిపి, సాగు ఖర్చు గణనీయంగా పెరిగడంతో పాటు వ్యవసాయ కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను మరింత తీవ్రతరం చేసింది అని అన్నారు.

విత్తనచట్టం, 1966 మరియు తదనంతరం ప్రభుత్వం తీసుకొచ్చిన 2004,2010 మరియు 2019 నాటి విత్తన బిల్లు ముసాయిదాలో అనేక నిబంధనలు ఉన్నప్పటికి, రైతుల ప్రయోజనాలను, హక్కులను పరిరక్షించడంలో ప్రభావవంతమైన చట్టాలు లేకపోవడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారుతున్న పరిస్థితులు మరియు వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని కఠిన చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇదే విషయమై వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుండి మరియు రైతు సంఘాల నుండి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గత రెండు సంవత్సరాలుగా కేంద్రాన్ని చట్టాల మార్పుల కోసం విజప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ దశలో గత నెలలో కేంద్ర ప్రభుత్వం విత్తన బిల్లు ముసాయిదా 2025 ని తీసుకొచ్చి, దానిలో అభ్యంతరాలు తెలిపి మార్పులు, చేర్పులు చేసేందుకు రాష్ట్రాలకు అవకాశం కల్పించే విధంగా, వెబ్ సైట్ లో ఉంచడం జరిగింది' అని మంత్రిగారు అన్నారు.

అందుకు అనుగుణంగా రాష్ట్రస్థాయి, జిల్లాల స్థాయిలో రైతులతో, రైతు సంఘాల ప్రతినిధులతో, డీలర్లతో, విత్తనోత్పత్తి దారులతో, విత్తన కంపెనీ ప్రతినిధులతో, పూర్తి స్థాయి చర్చలు జరిపి, ఆ చర్చల ద్వారా వారు తెలిపిన అభిప్రాయాలను క్రోడికరించి ఒక నివేదికను తయారు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా ముసాయిదా చట్టం 2025 లోని నిబంధనలకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సవరణలు:

– సెక్షన్ 13 లోని నిబంధనః ఏదైనా వ్యవసాయ విత్తనాన్ని రైతులకు అమ్మకానికి విడుదల చేసే ముందు, కేంద్ర విత్తన కమిటీతో ముందస్తు నమోదు తప్పనిసరి.

సూచించిన సవరణ:

రాష్ట్ర విత్తన కమిటీకి, రాష్ట్రానికి ప్రత్యేకమైన రకాలను నమోదు చేయడానికి అధికారం ఇవ్వాలి. ఎందుకంటే రాష్ట్రం తన రైతులకు విత్తన రకాల అనుకూలత మరియు అవసరాల గురించి బాగా తెలుసు.

– సెక్షన్17(3)లోని నిబంధన: ఉత్పత్తిదారు లేదా ప్రాసెసింగ్ ప్లాంట్ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వంలో నమోదు చేసుకోకపోతే ఉత్పత్తిదారు, విత్తన ఉత్పత్తి సంస్థ లేదా విత్తన ప్రాసెసింగ్ ప్లాంట్ విత్తనాన్ని విక్రయించకూడదు లేదా పంపిణీ చేయకూడదు.

సూచించిన సవరణ:

ప్రతి విత్తన ఉత్పత్తి సంస్థ నిర్వాహకుడు వ్యవసాయంలో డిగ్రీ లేదా డిప్లొమా కనీస విద్యార్హతను కలిగి ఉండాలి లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో కనీసం మూడు నెలల సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసి ఉండాలి.

– సెక్షన్18(1)లోని నిబంధన: విత్తన డీలర్లు మరియు పంపిణీదారులు విత్తన అమ్మకాలను ప్రారంభించే ముందు రాష్ట్ర ప్రభుత్వంతో నమోదు చేసుకోవాలి.

సూచించిన సవరణ:

విత్తన డీలర్లు మరియు పంపిణీదారులు రిజిస్ట్రేషన్‌కు అర్హత సాధించడానికి వ్యవసాయంలో డిగ్రీ లేదా డిప్లొమా లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుండి విత్తనోత్పత్తిలో సర్టిఫికేట్ కోర్సు యొక్క కనీస విద్యా అర్హతను కూడా కలిగి ఉండాలి.

సెక్షన్21(1d)లో నిబంధన:

ఏదైనా నమోదిత రకం విత్తనాన్ని అమ్మకానికి ఉంచినప్పుడు, అది కేంద్ర కనీస విత్తన ధృవీకరణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ఉత్పత్తిదారుడు కంటైనర్‌పై విత్తన ప్రమాణాలను స్పష్టంగా ప్రదర్శించాలి మరియు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ ద్వారా జారీ చేయబడిన QR కోడ్‌ను చేర్చాలి. ఈ QR కోడ్ విత్తనం అధీకృత ధృవీకరణ సంస్థ ద్వారా ధృవీకరించబడిందా లేదా ఉత్పత్తిదారుచే స్వీయ ధృవీకరించబడిందా అనే దాని గురించి సమాచారాన్ని అందిస్తుంది.

సూచించిన సవరణ:

ప్రస్తుత ముసాయిదా చట్టం ప్రకారం విత్తన ఉత్పత్తి సంస్థల స్వీయ-ధృవీకరణ అనుమతించబడుతుంది. స్వీయ-ధృవీకరణ కారణంగా రైతుల పొలాల్లో విత్తన వైఫల్యం గురించి అనేక ఫిర్యాదులు తలెత్తాయి. అందువల్ల, మార్కెటింగ్ కోసం ఉద్దేశించిన అన్ని విత్తనాలు గుర్తింపు పొందిన ధృవీకరణ సంస్థ ద్వారా ధృవీకరించబడాలి మరియు స్వీయ-ధృవీకరణను అనుమతించకూడదు.

– సెక్షన్ 22లోని నిబంధన: అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం విత్తనాల ధరలను నియంత్రించవచ్చు.

సూచించిన సవరణ:

రైతుల ఫిర్యాదులు తలెత్తినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు విత్తన ధరలను నియంత్రించే అధికారం కల్పించాలి. రాష్ట్ర విత్తన కమిటీ విత్తన ధరలను సమీక్షించి, హేతుబద్ధమైన ధరల పరిమితిని సిఫార్సు చేయడానికి అనుమతించాలి.

సెక్షన్ 33 లో నిబంధనః

ఎగుమతి చేసే దేశంలో నిర్వహించబడే వివిధ ప్రదేశాల పరీక్షల ఆధారంగా విత్తనాల దిగుమతికి అనుమతి ఉంది.

సూచించిన సవరణ:

స్థానిక అనుకూలతను పరీక్షించకపోతే దిగుమతి చేసుకున్న విత్తనాలు భారతీయ వ్యవసాయ-వాతావరణ పరిస్థితులలో వైఫల్యం చెందవచ్చు. దీనివల్ల పంట నష్టాలు సంభవించే అవకాశం ఉంది. అందువల్ల దిగుమతి చేసుకున్న విత్తనాలన్నింటికీ కనీసం రెండు (02) సంవత్సరాలు ICAR/SAU కేంద్రాలలో బహుళ-స్థాన పరీక్షలను తప్పనిసరి చేయడం చాలా అవసరం.

సెక్షన్34లోని నిబంధనః

రిజిస్ట్రేషన్ లేకుండా విత్తనాల అమ్మకం, నకిలీ లేదా నాసిరకం విత్తనాల సరఫరా, లేదా సరైన లేబులింగ్ లేకుండా విత్తనాల అమ్మకం వంటి వాటికి పాల్పడిత రూ. 50,000 నుండి రూ. 30 లక్షల వరకు జరిమానాతో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష.

సూచించిన సవరణ: ఉత్పత్తి సంస్థలు చేసిన నేరాలకు పైన పేర్కొన్న జరిమానాలు మరియు శిక్షలతో పాటు, విత్తన ఉత్పత్తిదారు లేదా కంపెనీని కనీసం ఐదు సంవత్సరాల పాటు విత్తన ఉత్పత్తి మరియు అమ్మకాల నుండి నిషేధించాలి.

ఈ సవరణలతో పాటు రాష్ట్ర రైతాంగం, రైతు సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపినపుడు ముసాయిదా చట్టం 2025 లో చేర్చాల్సిన అంశాలను తెలియజేశారు.

అవిః

– నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల వల్ల నష్టపోయే రైతులకు చట్టబద్ధమైన, కాలపరిమితితో కూడిన పరిహార విధానాన్ని ఏర్పాటు చేయడానికి బిల్లులో ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రవేశపెట్టి, సాధారణ పరిస్థితుల్లో రైతు పొందగలిగే అత్యధిక దిగుబడి ఆధారంగా పరిహారం లెక్కించాలి. రైతు ఫిర్యాదు చేసిన 60 రోజుల్లోపు క్లెయిమ్‌లను ప్రాసెస్ చేసి పరిష్కరించాలి.

– విత్తనోత్పత్తి చేసే రైతులను రక్షించడానికి ముసాయిదా విత్తన బిల్లులో ఒక ప్రత్యేక విభాగాన్ని చేర్చాలి.

– విత్తనాలను సరసమైన ధరలలో రైతులకు అందించడానికి విత్తన ధరల నియంత్రణ తప్పనిసరి చట్టబద్ధమైన నిబంధనగా ఉండాలి.

– సాంప్రదాయ విత్తనాలు మరియు వారసత్వ విత్తన రకాలను లేదా వాటి డిజిటల్ సీక్వెన్స్ ఇన్ఫర్మేషన్ (DSI)ను రక్షించడానికి ప్రత్యేక చర్యలు ఉండాలి.

– విత్తన కంపెనీలకు లైసెన్స్ లు జారీ చేయడానికి ప్రత్యేకమైన మార్గదర్శకాలు రూపొందించాలి. అందులో లైసెన్సింగ్ కమిటీ కూర్పు, పరిశోధన అవసరాలు, విద్యార్హతలు, రకాల నమోదు కోసం బఫర్ వ్యవధి వంటి అంశాలను జోడించాలి.

ఈ అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదనలు చేసి వీటన్నిటిని మూసాయిదా విత్తన బిల్లులో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కొరినట్టు తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మరియు ఇతర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో దుపట్టా మోసం

**- దర్యాప్తు ప్రారంభించిన ఎసిబి**


**- విరుద్ధంగా వ్యవహరించిన నాటి మండలి**

**- మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**తిరుపతి,డిసెంబర్10( వెలుతురు):**

తిరుమల దేవస్థానంలో రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు ప్రారంభించింది. దీంతో త్వరలోనే మరిన్ని వివరాలు బయటపడనున్నాయి. అయితే, తాజాగా దీనిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఓ జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలోనూ చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టమెచ్చినట్లుగా చేశారు. ఈ మోసం ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది, ఏం చేశారో నిజాలు తెలుస్తున్నాయి. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు. నేను గతంలో చెప్పినట్లుగా హిందువులను లక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ చెప్పారు.







# పంచాయితీ అధివృద్ది అధికారిగా కార్యదర్శులు

**- డిప్యూటి సిఎం పవన్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు**

**అమరావతి,డిసెంబర్10( వెలుతురు):**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## చాలా హ్యాండ్సమ్ గా ఉన్నారు అక్కినేని నాగార్జున గారు : విజయ్ సేతుపతి

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 10 :** ప్రముఖ ఓటిటి సమస్త హాట్ స్టార్ సౌత్ "అన్ బాండ్" పేరుతో మంగళవారం గ్రాండ్ ఈవెంట్ నిర్వహించింది త్వరలో చేయబడే సినిమాలు ఒరిజినల్ మూవీస్ వెబ్ సిరీస్ లను ప్రకటించారు చెన్నైలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. దక్షిణాది అగ్ర హీరోలు కమలహాసన్, మోహన్ లాల్, అక్కినేని నాగార్జున, విజయ్ సేతుపతి తదితరులు ఈవెంట్ లో సందడి చేశారు, ఈ సందరరేగా నాగార్జునపై విజయ్ సేతుపతి పలు ఆసక్తికర వాక్యాలు చేశారు. విజయ్ సేతుపతి మాట్లాడుతూ నాగార్జున గారు జెంటిల్మేన్ నా చిన్నప్పుడు ఎలా ఉన్నారో ఇప్పటికీ ఆయన అలానే ఉన్నారు ఆయన వయసు ఎందుకు పెరగడం లేదో నాకు తెలియడం లేదు యాంటీ ఏజింగ్ పై రీసెర్చ్ చేసేవారు ఉంటే తీసుకెళ్లి కొన్ని రోజులు పరీక్షించాలి ఆయన హెయిర్ కూడా అప్పటి నుంచి ఇప్పటివరకు అలానే ఉంది , చాలా హ్యాండ్సమ్ గా ఉన్నారు చిన్నప్పుడు నేను టీవీలో చూసినట్లు ఉన్నాడు సేమ్ అదే లుక్ లో ఉన్నారు. అని సరదాగా అన్నారు.



## వెంకీ త్రివిక్రమ్ శ్రీనివాస్ మూవీకి కొత్త టైటిల్ లాక్ "ఆదర్శ కుటుంబం"

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 10 :** ప్రముఖ కథానాయకుడు విక్టరీ వెంకటేష్ కొత్త సినిమా షూటింగ్ మొదలైంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకుడిగా హారిక అండ్ హాసిని పతాకంపై దీనిని సూర్యదేవర రాధాకృష? నిర్మిస్తున్నారు. తాజాగా వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో మూవీ షూటింగ్ డిసెంబర్ 10 న గచ్చిబౌలి లో పరిసర ప్రాంతంలో మొదలుపెట్టారు. దీనికి "ఆదర్శ కుటుంబం" అనే పేరు కారారు చేసినట్టు నిర్మాత సూర్యదేవర రాధాకృష? తెలిపారు. ఈ సినిమా ట్యాగ్ లైన్ గా "హౌస్ నెం 47, ఏకే 47" అని పెట్టారు. ఈ సినిమాలో యాక్షన్ పార్ట్ కు ప్రాధాన్యం ఉందని లోగోను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. ఇవాళే వెంకటేష్ ఫస్ట్ లుక్ పోస్టర్ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ మూవీని 2026 సమ్మర్ కు రిలీజ్ చేయబోతున్నారు.







## వారణాసిలో యుగయుగాల చరిత్ర

### ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్టను గ్లోబల్ ఆడియెన్స్కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్గా మారింది. చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు. ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్పియర్ బాల్పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

## దుమ్మురేపుతున్న మమ్ముట్టి సినిమా

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.




## సినిమా నిర్మాణం ఎవిరి ఇష్టం వారిదే

### అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీక్రి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.

## 'ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్' రెండో సీజన్ రెడీ

భారత స్వాతంత్ర్య పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్' తన రెండో సీజన్తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్వకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్య్రం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు. అలాగే కీలకమైన కలకత్తాను పాకిస్థాన్లో కలపకుండా ఎలా అడ్డుకున్నారు. చారిత్రక నగరం అయిన లాహోర్ని ఎలా వదులుకున్నారు అనేది ఇందులో ఆసక్తికరంగా సాగింది. మొదటి సీజన్ భారీ విజయం అందుకున్న నేపథ్యంలో దేశ నిర్మాణంలో మన నాయకులు పడిన శ్రమను తెలుసుకోవాలనుకునే చరిత్ర అభిమానుల్లో సీజన్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.




## అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా

టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.

# విశాఖలో జెన్ జెడ్ పోస్టాఫీస్




**విశాఖపట్నం, డిసెంబర్10( వెలుతురు):**
నేటి తరం యువతను పోస్టాఫీస్‌కు కనెక్ట్ చేసేలా విశాఖలోని ఏయూలో జెన్ జెడ్ పేరుతో పోస్ట్ ఆఫీస్ ప్రారంభమైంది. జెన్ జెడ్‌లో ఫ్రీ వైఫై సౌకర్యం, టెలివిజన్, సృజనాత్మకమైన ఆలోచనలు వ్యక్తం చేసేలా రూపకల్పన చేశారు. పోస్టాఫీస్ సేవలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా తెలుసుకోవచ్చు. నేటితరం యువతకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశామని పోస్టుమాస్టర్ సతీష్ వెల్లడించారు.

# వడ్డమాను గ్రమంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్

**- మంత్రి నారాయణకు రైతుల అంగీకారం**




**అమరావతి, డిసెంబర్10( వెలుతురు):**
రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ బుధవారం పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 –19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# గ్రామాల్లో సర్పంచ్‌ల ఇష్టానుసారం

**- చర్యలకు డిప్యూటి సిఎం ఆదేశం**



**అమరావతి, డిసెంబర్10( వెలుతురు):**
పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. హెచ్చరికలు చేసిన తరువాత కూడా సర్పంచ్‌లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కాలేజీ భవనంపై నుంచి కిందపడ్డ విద్యార్థి

**- తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు**

**తిరుపతి, డిసెంబర్10( వెలుతురు):**
చంద్రగిరి మండలం అగరాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కాలేజ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ఓ విద్యార్థి కాలేజ్ భవనంపై నుంచి వెనుక వైపున ఉన్న పైపుల సాయంతో కిందకు దిగేందుకు ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పి సదరు విద్యార్థి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గుర్తించిన కాలేజీ యాజమాన్యం విద్యార్థిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పై నుంచి కింద పడటంతో విద్యార్థి చెవి, ముక్కు, నోటి నుంచి రక్తస్రావం ఎక్కువ కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తిరుపతి అమరా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స అందుతున్నట్లు సమాచారం. అయితే అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మహిధర్ రెడ్డిగా గుర్తించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించింది. వెంటనే వారు ఆస్పత్రికి చేరుకుని తమ బిడ్డ పరిస్థితి గురించి తెలిసి కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే చంద్రగిరి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు విద్యార్థి భవనంపై నుంచి పైపులు పట్టుకుని కిందకు ఎందుకు దిగాల్సి వచ్చింది?... అసలు ఏం జరిగింది అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే కాలేజ్ విద్యార్థి ఒక్కసారిగా పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడటంతో తోటి విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

**-18 నెలల విరామం తరవాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి**

**-వైకాపా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**



**విజయవాడ, డిసెంబర్10( వెలుతురు):**
సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్ధులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. ÷ూము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

# జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నాగర్ కర్నూలు, డిసెంబర్10( వెలుతురు):**
జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం రాత్రి జిల్లా సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో వెల్దండ మండల పరిధిలో గల కోట్రా x రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. తరువాత చెక్పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతీ వాహనం మరియు వ్యక్తిని క్షుణ?ంగా తనిఖీ చెయ్యాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వంటి వాటిపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని,ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన రవాణా జరగకుండా చెక్పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.

# ఇటు నుంచి రెండు.. అటు నుంచి నాలుగు



**హైదరాబాద్, డిసెంబర్10( వెలుతురు):**
కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు అనిపించుకుంటున్నారు. తమ పార్టీ అధినేత కుమార్తె అని కూడా బీఆర్ఎస్ నేతలు చూడటం లేదు. తమపై విమర్శలు చేసిన వెంటనే రియాక్ట్ అవుతున్నారు. బీఆర్ఎస్ లో ఉండగా వంగి వంగి నమస్కారాలు చేసిన వారే నేడు తిట్లదండకాన్ని అందుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ కు గురయిన తర్వాత కల్వకుంట్ల కవిత ప్రజా సమస్యలపై స్పందిస్తే బాగుంటుందని, కానీ కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన ఎమ్మెల్యేలు, మంత్రులపై తీవ్ర విమర్శలు చేస్తుంటే అది కేసీఆర్ పాలనపైనే పడినట్లు కాదా? అని గులాబీ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ జాగ ృతి పేరిట రాష్ట్రంలో పర్యటించవచ్చు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న ప్రజా సమస్యలను కూడా ఆమె ప్రస్తావించవచ్చు.కానీ బీఆర్ఎస్ నేతలపై ఆమె విమర్శలు చేయడం ఇప్పుడు పార్టీకి ఇబ్బందికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కల్వకుంట్ల కవిత చేస్తున్న విమర్శలు బీఆర్ఎస్ కు రాజకీయంగా ఇబ్బందికరంగా మారుతున్నాయి. అందుకే ప్రతి దాడి చేస్తున్నారు. కవిత రెండు విమర్శలు చేస్తే బీఆర్ఎస్ నేతలు మాత్రం తగ్గకుండా పూర్తి స్థాయిలో కవితను కార్నర్ చేస్తుండటంతో గులాబీ పార్టీ అభిమానులు లోపల బాధపడుతున్నారు. అదే సమయంలో కవిత కూడా సంయమనం పాటించాలని కోరుతున్నారు. ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై విమర్శలు కల్వకుంట్ల కవిత చేయడంతో ఆయన లిక్కర్ రాణి అంటూ వ్యాఖ్యానించారు.తాజాగా కూకట్ పల్లిలో తిరుగుతూ బీఆర్ఎస్ బీటీం, యూటీం అంటూ మల్లారెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలపై కల్వకుంట్ల కవిత విరుచుకుపడటంతో అందుకు దీటుగా ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. . కవిత చరిత్ర ఏంటో తనకు తెలుసునని ఆయన అన్నారు. ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదల్లేదని అన్నారు. కేసీఆర్ పై అభిమానంతో తాము కవితపై మాట్లాడటం లేదని మాధవరం క ృషా?రావు అన్నారు. నీ సంగతి, నీ మొగుడు సంగతి ఏంటో తనకు తెలుసునని అన్నారు.మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసునని మాధవరం క ృషా?రావు అన్నారు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగలేవని మాధవరం క ృషారావు అన్నారు. హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టి, కేటీఆర్ ను అరెస్ట్ చేయించి దోచుకు తినడానికే ప్లాన్ చేశామని ఆయన మండిపడ్డారు. నీ మొగుడి అక్రమాల చిట్టా తన వద్ద ఉందని మాధవరం క ృషా?రావు అన్నారు. ఇలా కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు తగిలించుకుని తిరుగుతున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com